




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 9 సంచిక : 148 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ సోమవారం 2 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 148 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA MON 2 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




# రూ.53.5 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్

- 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.53.5 లక్షల కోట్ల బడ్జెట్
- మూలధన వ్యయాన్ని రూ.12.2 లక్షల కోట్లకు పెంచిన కేంద్ర ప్రభుత్వం
- బయోఫార్మా, ఎంఎస్‌ఎంఈ రంగాలకు చెరో రూ.10,000 కోట్ల నిధులు
- వ్యక్తిగత అవసరాల దిగుమతులపై కస్టమ్స్ సుంకం 10 శాతానికి తగ్గింపు
- ఏప్రిల్ 2026 నుంచి అమల్లోకి రానున్న కొత్త ఆదాయపు పన్ను చట్టం



**రెవెన్యూ వసూళ్లలో 35,33,150 కోట్లు**
**మూలధన వసూళ్లలో 18,14,165 కోట్లు**

## కేంద్ర బడ్జెట్ ఎఫెక్ట్: ధరలు పెరిగేవి, తగ్గేవి

- కొన్ని రకాల ఔషధాలు, ఈవీ బ్యాటరీలు, మొబైల్స్, ట్యాబ్లెట్స్ ధరల్లో తగ్గుదల
- విదేశీ విద్య, వైద్యపరికరాలపై తగ్గనున్న భారం
- పెరగనున్న సిగరెట్, లగ్జరీ వాచ్ లు, విదేశీ మద్యం ధరలు

- మిగతా2లో

## హైదరాబాద్ 3 హైస్పీడ్ రైళ్లు!

- ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రేర్ ఎర్త్ మినరల్స్ కోసం పథకం, హైదరాబాద్ సహా ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లు
- సహజ వనరులన్న రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహకం అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడి
- మౌలిక సదుపాయాల కల్పనకు రూ.12.2 లక్షల కోట్లు కేటాయింపు
- హైదరాబాద్ సహా వివిధ నగరాల మధ్య హైస్పీడ్ రైలు కారిడార్లు



## ఏపీ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ ఒక వరం... ఇది ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్



- హైస్పీడ్ రైల్ కారిడార్లు, డేటా సెంటర్ల ఏర్పాటు రాష్ట్రానికి మేలు చేస్తుందని వెల్లడి
- టెక్నాలజీ, పరిశ్రమలు, పర్యాటక రంగాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత లభించిందన్న సీఎం
- రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు కేంద్ర బడ్జెట్ సహకరించేలా ఉందని హర్షం
- 2047 నాటి వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ ఉందని ప్రశంస

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూపొందించిన 'ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్' అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. ఈ బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని, ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు అభినందనలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. కుప్పంలో ఆయన కేంద్ర బడ్జెట్‌పై స్పందిస్తూ, ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని, అభివృద్ధి ప్రణాళికలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు

- మిగతా2లో

## బడ్జెట్ లో ఏపీకి వచ్చింది గుండు సున్నా



- కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల విమర్శ
- ఎన్డీయేలో చంద్రబాబు కీలక పాత్రలో ఉన్నా రాష్ట్ర ప్రయోజనాలు నెరవేరలేదని ఆరోపణ
- అమరావతికి నిధులు ఇవ్వకుండా అప్పులు అంటగట్టడం దుర్మార్గమని వ్యాఖ్య
- పోలవరం ప్రాజెక్టుకు నిధులు తగ్గించి, ఎత్తు తగ్గించే కుట్ర చేస్తున్నారని ఫైర్

విభజన హామీలు, ప్రత్యేక హోదాను కేంద్రం పూర్తిగా విస్మరించిందని ఆగ్రహం

- మిగతా2లో

## మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటికి నిప్పు...

### రాళ్లు కర్రలతో టీడీపీ కార్యకర్తల దాడి



- ఇబ్రహీంపట్నంలో హైటెన్షన్.. జోగి రమేశ్ ఇంటికి నిప్పు
- మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటిపై టీడీపీ కార్యకర్తల దాడి
- విజయవాడ ఇబ్రహీంపట్నంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం
- నివాసానికి నిప్పు పెట్టి, ఫ్లెక్సీలను తగులబెట్టిన ఆందోళనకారులు
- చంద్రబాబు, లోకేశ్‌పై వ్యాఖ్యలకు నిరసనగా ఈ ఘటన
- భారీగా మోహరించిన పోలీసులు, పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం

- మిగతా2లో

పెన్ పవర్ డెస్క్:విజయవాడ సమీపంలోని కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ నివాసాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ముట్టడించాయి. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా భయానక వాతావరణం ఏర్పడింది.టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేశ్‌పై జోగి రమేశ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ టీడీపీ



## టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ బదిలీ... రవిచంద్రకు బాధ్యతలు

- టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌పై బదిలీ వేటు
- సీఎం ముఖ్య కార్యదర్శి రవిచంద్రకు అదనపు బాధ్యతలు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

- మిగతా2లో

## అమెరికాతో యుద్ధం కోరుకోవడం లేదు



పెన్ పవర్ డెస్క్:ఇరాన్- అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతు న్నాయి. ఈ క్రమంలో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశంలోని

- మిగతా2లో

## కేంద్ర బడ్జెట్‌పై విపక్షాల ఫైర్..

### వాస్తవాలను విస్మరించారన్న రాహుల్



- నిరుద్యోగం, రైతుల కష్టాలను ప్రభుత్వం విస్మరించిందని రాహుల్ ఆరోపణ
- స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమన్న అఖిలేశ్ యాదవ్
- ఇది కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని విమర్శ
- మధ్యతరగతి, రైతులు, కార్మికులకు తీవ్ర నిరాశే మిగిలిందని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌పై విపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. దేశం ఎదుర్కొంటున్న వాస్తవ

- మిగతా2లో

## పనిచేసే వారికి పట్టం.. మారకుంటే నమస్కారం..

### కుప్పం నుంచి చంద్రబాబు స్ట్రాంగ్ మెసేజ్!

- కుప్పంలో కార్యకర్తలతో చంద్రబాబు సమావేశం
- నిజంగా కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని భరోసా
- పనితీరు బాగోకపోతే నిర్మొహమాటంగా పక్కన పెడతానని హెచ్చరిక
- కుప్పం మోడల్‌నే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామన్న ముఖ్యమంత్రి
- ఒకే సీజన్‌లో కుప్పానికి హంద్రీ-నీవా జలాలు తెచ్చామని వెల్లడి
- రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపించామని వ్యాఖ్య

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# చేతులు కాలాక.. అంబటి పశ్చాత్తాపం.. ఇప్పుడేం లాభం?

రాజకీయాల్లో మాట ఒక పదునైన ఆయుధం. దాన్ని ప్రజా ప్రయోజనాల కోసం వాడితే గౌరవం.. వ్యక్తిగత దూషణలకు ఉపయోగిస్తే అగౌరవం దక్కుతాయి. తాజాగా వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యవహారశైలిని గమనిస్తే.. "చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం" అనే సామెత అక్షరాలా వర్తిస్తుందనిపిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై చేసిన వ్యాఖ్యల విషయంలో ఆయన వ్యక్తం చేస్తున్న 'పశ్చాత్తాపం' వెనుక నైతిక బాధ్యత ఉందా లేక కేవలం రాజకీయ రక్షణ ఉందా అన్నది చర్చనీయాంశంగా మారింది.

**మాటల పదును.. మర్యాద హద్దులు**

ప్రజాస్వామ్యంలో విమర్శ అనేది అభివృద్ధికి సోపానం కావాలి. కానీ దురదృష్టవశాత్తూ నేటి రాజకీయాల్లో విమర్శలు వ్యక్తిగత దూషణలుగా.. అసభ్యకర వ్యాఖ్యలుగా రూపాంతరం చెందుతున్నాయి. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తిపై మాట్లాడేటప్పుడు కనీస మర్యాద పాటించకపోవడం ప్రజాప్రతినిధుల సంస్కారానికే ప్రశ్నార్థకంగా మారుతుంది. తప్పు జరిగిపోయిన తర్వాత "అలా అనకుండా ఉండాల్సింది" అని చెప్పడం బాధ్యత నుంచి తప్పించుకోవడమే తప్ప, తప్పును సరిదిద్దుకోవడం కాదు.

**పశ్చాత్తాపమా? ఆత్మరక్షణనా?**

టీడీపీ కార్యకర్తలపై చేసిన వ్యాఖ్యలు తప్పేనని అంగీకరిస్తూనే మరోవైపు "అరెస్టులకు భయపడను", "చట్టం నాకు తెలుసు" అంటూ న్యాయపరమైన ధైర్యాన్ని ప్రదర్శించడం చూస్తుంటే.. అక్కడ అంబటి రాంబాబు పశ్చాత్తాపం కంటే ఆత్మరక్షణే ఎక్కువగా కనిపిస్తోంది. నిజమైన పశ్చాత్తాపం వ్యక్తిగత అహంకారాన్ని తగ్గించాలి.. కానీ అంబటి మాటల్లో ఆ సంకేతాలు మృగ్యమయ్యాయి. పోలీసుల చర్యలను తప్పుబట్టడం, అధికార పార్టీ నేతల పేర్లను ప్రస్తావించడం ద్వారా ఉద్రిక్తతలను తగ్గించడానికి బదులు, రాజకీయ సెగను మరింత రాజేసే ప్రయత్నం చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

**ప్రజాస్వామ్యానికి నష్టం**

రాజకీయ నాయకులు చేసే వ్యాఖ్యలు కేవలం వారి వ్యక్తిగతమైనవి కావు. అవి సమాజంపై, ముఖ్యంగా కేడర్లపై తీవ్ర ప్రభావం చూపుతాయి. నేతలు హద్దులు దాటితే కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి ఘర్షణలకు దిగుతారు. ఇది అంతిమంగా ప్రజాస్వామ్య వ్యవస్థకే చేటు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు తమ మాటలకు కట్టుబడి ఉండాలి. తప్పు జరిగినప్పుడు సాకులు వెతకడం కంటే నిష్కపటమైన క్షమాపణ కోరడం వల్లనే నాయకత్వానికి గౌరవం పెరుగుతుంది. పశ్చాత్తాపం అనేది కేవలం పెదాల మీద నుంచి వచ్చే మాట కాదు... అది ప్రవర్తనలో కనిపించే మార్పు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకున్నప్పుడే ఆ మాటలకు విలువ ఉంటుంది. లేదంటే చేతులు కాలాక చేసే పశ్చాత్తాపం కేవలం కాలక్షేపానికో, చట్టం నుంచి తప్పించుకోవడానికో చేసే 'రాజకీయ విన్యాసం'గానే మిగిలిపోతుంది. రాజకీయాల్లో హుందాతనం పెరగాలంటే నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

**అరెస్ట్ లపై అంబటి భార్య హైకోర్టుకు..**

అంబటి వ్యాఖ్యలపై పోలీసులు కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడంతో అంబటి రాంబాబు సతీమణి విజయలక్ష్మి ఏపీ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. తమకు సరైన రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారని, అక్రమ నిర్బంధాలు జరిగాయని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. 24 గంటల భద్రత కల్పించాలని కోర్టును కోరారు. అంబటి రాంబాబు పోలీసులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అరెస్టులకు భయపడేది లేదని, సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై తన విమర్శలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఏపీ వ్యాప్తంగా హైటెన్షన్ వాతావరణం నెలకొనగా, గుంటూరులో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటికి నిప్పు...

- మొదటి పేజి తరువాయి

కార్యకర్తలు భారీ సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకున్నారు. తొలుత ఇంటిపై రాళ్లతో దాడి చేసి, ఆ తర్వాత ఇంటికి నిప్పుపెట్టారు. ఇంటి చుట్టూ ఉన్న వైసీపీ ఫ్లెక్సీలను కూడా దగ్ధం చేశారు. దాడి సమయంలో జోగి రమేశ్ ఇంట్లో లేరు. ఈ ఘటనలో ఇంటి మొదట అంతస్తులో మంటలు ఎగిసిపడ్డాయి.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుండగా, పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని శాంతింపజేసేందుకు చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ దాడిలో ఎవరికీ గాయాలు కాలేదని, అయితే ఇంటికి మాత్రం తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారులు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

## అమెరికాతో యుద్ధం కోరుకోవడం లేదు

- మొదటి పేజి తరువాయి

ఆర్థిక ఇబ్బందులను సాకుగా చూపి.. అమెరికా, ఇజ్రాయెల్, యూరప్ నాయకులు అశాంతిని రేకెత్తిస్తున్నారని ఆరోపించారు. అయితే, అగ్రరాజ్యంతో తాము యుద్ధం కోరుకోవడం లేదన్నారు. స్థానిక మీడియాలో ప్రసారమైన వీడియోలో పెజెష్కియాన్ (మీఖంశీబఃా ౖావఓవంస్త్రఏఖుఅ) మాట్లాడుతూ.. "అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు, యూరప్ నేతలు మా సమస్యలను లక్ష్యంగా చేసుకున్నారు. మా ప్రజలను రెచ్చగొట్టి.. దేశాన్ని ముక్కలు చేయడానికి ప్రయత్నించారు. ఇప్పటికీ ప్రయత్నిస్తున్నారు" అని ఆరోపించారు. ఇరాన్‌లో జరిగిన ఆందోళనలు కేవలం సామాజిక నిరసనలు కావని అందరికీ తెలుసన్నారు. ఇక, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తాహ్ ఎల్‌సిసితో.. పెజెష్కియాన్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికాతో తాము యుద్ధం కోరుకోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్‌కు గానీ, అమెరికాకు గానీ సంఘర్షణలు ప్రయోజనకరం కావని వ్యాఖ్యానించారు.

**చర్చలకు వచ్చిన ఇరాన్: ట్రంప్**

మరోవైపు, ఇరాన్ తమతో చర్చలకు వచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఆయన ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. "వారు మాతో మాట్లాడుతున్నారు. ఏదైనా ఒప్పందం జరుగుతుందో లేదో చూడాలి. మొత్తంగా ఏం జరుగుతుందో చూద్దాం" అన్నారు. అయితే, అమెరికా యుద్ధనౌకలు ఇరాన్ దిశగా కదులుతున్నాయని పరోక్షంగా హెచ్చరికలు చేశారు. భద్రతా కారణాల దృష్ట్యా దాడి ప్రణాళికల గురించి ఇప్పుడే ఏం చెప్పలేమన్నారు.

# రూ.53.5 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్

కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఆదివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. యువశక్తిని చోదకశక్తిగా చేసుకుని, పేదలు, అణగారిన వర్గాల ప్రగతి లక్ష్యంగా ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు ఆమె తెలిపారు. మొత్తం రూ.53.5 లక్షల కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన ఈ బడ్జెట్‌లో స్థిరమైన ఆర్థిక వృద్ధి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' దార్శనికతతో అందరికీ సమాన అవకాశాలు కల్పించడం అనే మూడు ప్రధాన కర్తవ్యాలకు ప్రాధాన్యత ఇచ్చారు.

**ప్రధాన కేటాయింపులు, ఆర్థిక అంచనాలు**

2026-27 ఆర్థిక సంవత్సరంలో మొత్తం వ్యయం రూ.53.5 లక్షల కోట్లుగా అంచనా వేయగా, మొత్తం రాబడులు (అప్పులు మినహా) రూ.36.5 లక్షల కోట్లుగా ఉంటాయని బడ్జెట్‌లో పేర్కొన్నారు. కేంద్ర నికర పన్ను రాబడులు రూ.28.7 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ద్రవ్యలోటును జీడీపీలో 4.3 శాతానికి పరిమితం చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. 2025-26 సవరించిన అంచనాల్లో ద్రవ్యలోటు 4.4 శాతంగా ఉంది. స్థూల మార్కెట్ రుణాలు రూ.17.2 లక్షల కోట్లుగా ఉంటాయని తెలిపారు.

**మౌలిక సదుపాయాలకు భారీ కేటాయింపులు**

దేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో పెద్ద పీట వేసింది. ప్రభుత్వ మూలధన వ్యయాన్ని (పబ్లిక్ క్యాపెక్స్) గత ఏడాది రూ.11.2 లక్షల కోట్ల నుంచి ఈసారి రూ.12.2 లక్షల కోట్లకు పెంచుతున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ భారీ నిధులతో దేశవ్యాప్తంగా పలు కీలక ప్రాజెక్టులకు ఊతం లభించనుంది. ఇందులో భాగంగా పర్యావరణ అనుకూల ప్రయాణ వ్యవస్థలను ప్రోత్సహించేందుకు ఏడు హై-స్పీడ్ రైల్ కారిడార్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వీటిలో ముంబై-పుణె, పుణె-హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు కారిడార్లు ఉన్నాయి. దీంతో పాటు తూర్పున డంకుని నుంచి పశ్చిమాన సూరత్ వరకు కొత్త ప్రత్యేక సరుకు రవాణా కారిడార్లను ఏర్పాటు చేయనున్నారు. రాబోయే ఐదేళ్లలో 20 కొత్త జాతీయ జలమార్గాలను అందుబాటులోకి తీసుకురానున్నారు.

**రంగాల వారీగా నిధుల కేటాయింపు**

ఈ బడ్జెట్‌లో పలు కీలక రంగాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించారు.

**బయోఫార్మా:** బయోఫార్మా రంగంలో భారత్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చే లక్ష్యంతో 'బయోఫార్మా శక్తి' పథకాన్ని ప్రకటించారు. దీనికోసం రాబోయే ఐదేళ్లలో రూ.10,000 కోట్లు కేటాయించారు.

**ఎంఎస్ఎంఈ:** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి రూ.10,000 కోట్లతో 'ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్'ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**ఎలక్ట్రానిక్స్:** ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ తయారీ పథకం కోసం కేటాయింపులను రూ.40,000 కోట్లకు పెంచారు.

**పరిశ్రమలు:** కంటైనర్ల తయారీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు ఐదేళ్ల కాలానికి రూ.10,000 కోట్లు కేటాయించారు.

**పర్యావరణం:** కార్బన్ క్యాప్చర్, యుటిలైజేషన్ అండ్ స్టోరేజ్ (సీసీయూఎస్) టెక్నాలజీల కోసం రాబోయే ఐదేళ్లలో రూ.20,000 కోట్లు కేటాయించారు.

**పట్టణాభివృద్ధి:** నగర ఆర్థిక ప్రాంతాల (సిటీ ఎకనామిక్ రీజియన్స్) అభివృద్ధి కోసం ఒక్కో ప్రాంతానికి ఐదేళ్లలో రూ.5,000 కోట్లు కేటాయించనున్నారు.

**పన్నులు, ఇతర ప్రతిపాదనలు**

పన్ను చెల్లింపుదారులకు సౌలభ్యం కల్పించేందుకు పలు సంస్కరణలు ప్రతిపాదించారు. ఏప్రిల్ 2026 నుంచి 'కొత్త ఆదాయపు పన్ను చట్టం, 2025' అమల్లోకి రానుంది. విదేశీ పర్యటన ప్యాకేజీలపై టీసీఎస్ రేటును 2 శాతానికి తగ్గించారు. వ్యక్తిగత వినియోగం కోసం దిగుమతి చేసుకునే వస్తువులపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని 20% నుంచి 10%కి తగ్గించడం ద్వారా సామాన్యులకు ఊరట కల్పించారు.

క్యాన్సర్ చికిత్సకు ఉపయోగించే 17 రకాల మందులపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని మినహాయించారు. మరోవైపు, ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్టీటీ)ని 0.02% నుంచి 0.05%కి పెంచారు. మొత్తం మీద ఈ బడ్జెట్, దీర్ఘకాలిక వృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యంగా మౌలిక వసతులు, తయారీ రంగాలపై దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.

**హైదరాబాద్ సహా వివిధ నగరాల మధ్య హైస్పీడ్ రైలు కారిడార్లు**

ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లను నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 1. పుణే-హైదరాబాద్, 2. హైదరాబాద్-బెంగళూరు, 3. హైదరాబాద్-చెన్నై, 4. ముంబై-పుణే, 5. బెంగళూరు-చెన్నై, 6. ఢిల్లీ-వారణాసి, 7. వారణాసి-సిలిగురి కారిడార్లను ప్రకటించారు. వారణాసి, పాట్నాలలో షిప్ రిపేర్ కర్మాగారాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఉపాధికి పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. వికసిత్ భారత్ కోసం బ్యాంకింగ్ రంగంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. టెక్స్‌టైల్ రంగం కోసం 5 సూత్రాలతో ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నామని, ఈ రంగం కోసం వచ్చే ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. సూక్ష్మతరహా పరిశ్రమల కోసం రూ.2 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. దేశంలో మూడు ఆయుర్వేద ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. యువత కోసం వైద్య రంగంలో కొత్త కోర్సులను తీసుకు రానున్నట్లు తెలిపారు.

## బడ్జెట్ లో ఏపీకి వచ్చింది గుండు సున్నా

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్డీయే ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక భాగస్వామిగా ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటంలో విఫలమయ్యారని, 50 లక్షల కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌లో ఏపీకి లభించింది గుండు సున్నా అని ఆమె విమర్శించారు. ఇది ఐదు కోట్ల ఆంధ్రులను దగా చేసిన బడ్జెట్ అని, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కేంద్రం అణగదొక్కిందని ఆరోపించారు.ఈ బడ్జెట్‌పై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "విభజన హామీలలో ఒక్కదానికీ దిక్కులేదు. ప్రత్యేక హోదా ఊసే లేదు. వెనకబడిన ఉత్తరాంధ్రకు, రాయలసీమకు ఎలాంటి భరోసా ఇవ్వలేదు. రాష్ట్ర జీవనాడి పోలవరానికి నిధులు కేటాయించకుండా జీవం తీశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కనికరం చూపలేదు, కడప స్టీల్ ప్లాంట్ వైపు కన్నెత్తి చూడలేదు. మెట్రో రైలు, పారిశ్రామిక కారిడార్ల ప్రస్తావనే లేదు" అని షర్మిల దుయ్యబట్టారు.

అమరావతి రాజధాని నిర్మాణంపై కేంద్రం తీరును ఆమె తప్పుబట్టారు. లక్ష కోట్ల రూపాయలతో నిర్మించాలనుకున్న రాజధానికి కేవలం రూ.1,500 కోట్ల అప్పు ఇప్పిస్తామనడం దారుణమని అన్నారు. విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత కాదా అని ప్రశ్నించారు. గతేడాది ఇస్తామన్న రూ.15 వేల కోట్ల అప్పు ఏమైందని నిలదీశారు.

పోలవరం ప్రాజెక్టుకు ఈ బడ్జెట్‌లో కేవలం రూ.3 వేల కోట్లు కేటాయించడంపై మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నట్లుగా ప్రాజెక్టు ఎత్తును 45.72 మీటర్లకు పెంచే ప్రతిపాదనను కేంద్రం పట్టించుకోలేదని, కేవలం 41.15 మీటర్లకే పరిమితం చేయాలని చూస్తోందని ఆరోపించారు. రూ.20 వేల కోట్ల పునరావాస ప్యాకేజీ కోసం ప్రాజెక్టును బలిపెడుతున్నారని, ఇంత జరుగుతున్నా కూటమి ప్రభుత్వం, ముఖ్యంగా పెద్దన్న పాత్ర పోషిస్తున్న చంద్రబాబు నోరు మెదపకపోవడం సిగ్గుచేటని షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతుంటే మౌనంగా ఉండటం ఆయన పాలనా తీరుకు నిదర్శనమని విమర్శించారు.

## పనిచేసే వారికి పట్టం.. మారకుంటే నమస్కారం..

ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తన సొంత నియోజకవర్గం కుప్పంపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. కుప్పంలో ఆదివారం నాడు నియోజకవర్గ కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను వెతుక్కుని వచ్చి గౌరవిస్తానని భరోసా ఇస్తూనే, పనితీరు మార్చుకోని నేతలకు గట్టి హెచ్చరికలు పంపారు. ఇదే సమావేశంలో, నాడు నారా లోకేశ్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర మూడేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే వారికి ఉన్నత పదవులు వాటంతట అవే వస్తాయని అన్నారు. "ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టకున్నా పార్టీ జెండా మోసిన షణ్ముఖ రెడ్డికి చిత్తూరు పార్లమెంట్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడమే ఇందుకు నిదర్శనం. నిన్నటి వరకు సామాన్య కార్యకర్తగా ఉన్న ఆయన, ఈరోజు పార్లమెంట్ అధ్యక్షుడయ్యారు. ఇదే తెలుగుదేశం పార్టీలో ఉండే గుర్తింపు" అని పేర్కొన్నారు. తన కష్టాన్ని గుర్తించినందుకు షణ్ముఖ రెడ్డి భావోద్వేగానికి గురై అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఎన్ని సంక్షోభాలు ఎదురైనా టీడీపీ నిలదొక్కుకోగలిగిందని, అందుకే ప్రజలు చరిత్రలో ఎన్నడూ లేనంతటి మెజారిటీని కూటమికి కట్టబెట్టారని చంద్రబాబు అన్నారు. వైసీపీ కనీసం ప్రతిపక్ష హోదాకు దరిదాపుల్లోకి కూడా రాలేకపోయిందని, ప్రజలతో మమేకమైతేనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. "నా రాజకీయ జీవితం 2028 నాటికి 50 ఏళ్లకు చేరుకుంటుంది. ప్రజల భవిష్యత్, వారి సంక్షేమం కోసమే నా ప్రతి ఆలోచన ఉంటుంది" అని తెలిపారు. కుప్పం నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతూ, ఒకే సీజన్‌లో హంద్రీ-నీవా ద్వారా కృష్ణా జలాలను కుప్పానికి తీసుకొచ్చామని, లేదంటే ఈ ప్రాంతం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొనేదని గుర్తుచేశారు. "రాయలసీమను రతనాల సీమ చేస్తామని చెప్పాం.. చేసి చూపించాం. దేశంలోనే ఉద్యాన ఉత్పత్తుల్లో రాయలసీమ అగ్రస్థానంలో ఉంది. దీనిని మరింత అభివృద్ధి చేస్తాం" అని హామీ ఇచ్చారు. అమరావతి వంటి నగరాలు దేశానికి అవసరమని ఆర్థిక సర్వే కూడా చెప్పిందని గుర్తుచేశారు. తన పాలనా శైలిని వివరిస్తూ, "నేను నిర్మొహమాటంగా మాట్లాడతా, వాస్తవాలు చెబుతా. తప్పులు సరిచేసుకోమని సూచిస్తా. అప్పటికీ పనితీరు మార్చుకోకపోతే నమస్కారం పెట్టి పక్కన పెడతాను" అని గట్టిగా హెచ్చరించారు. ప్రతి వారం ఎమ్మెల్యేల పనితీరును సమీక్షిస్తున్నానని, కార్యకర్తలకు, తనకు మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా టెక్నాలజీని వినియోగిస్తున్నామని చెప్పారు. కూటమిలోని మిత్రపక్షాలతో కలిసి పనిచేయాలని, సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ.. కుప్పంలోని 150 చెరువులను నింపినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించాలని కోరారు.

## కేంద్ర బడ్జెట్‌పై విపక్షాల ఫైర్..

- మొదటి పేజి తరువాయి

ఆర్థిక, సామాజిక సవాళ్లను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరుద్యోగం, తయారీ రంగం క్షీణత, రైతుల కష్టాలు వంటి కీలక సమస్యలను పరిష్కరించడంలో ఈ బడ్జెట్ ఘోరంగా విఫలమైందని ఆయన ఆదివారం విమర్శించారు.ఈ మేరకు 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ స్పందించారు. "ఉద్యోగాలు లేని యువత, పడిపోతున్న తయారీ రంగం, దేశం నుంచి తరలిపోతున్న పెట్టుబడులు, కుప్పకూలుతున్న కుటుంబ పొదుపు, రైతుల కష్టాలు, పొంచివున్న ప్రపంచ ఆర్థిక సంక్షోభాలు... వీటన్నింటినీ బడ్జెట్ పట్టించుకోలేదు. దిద్దుబాటు చర్యలకు నిరాకరిస్తున్న ఈ బడ్జెట్, భారతదేశ వాస్తవ సంక్షోభాల పట్ల గుడ్డిగా వ్యవహరిస్తోంది" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. రాహుల్‌తో పాటు ఇతర విపక్ష నేతలు కూడా బడ్జెట్‌పై పెదవివిరిచారు. వృద్ధిని పునరుద్ధరించడానికి, ఉపాధి కల్పించడానికి ఇందులో సరైన సంస్కరణలు లేవని విమర్శించారు.సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ మరో అడుగు ముందుకేసి, స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమని ఆరోపించారు. "బీజేపీ బడ్జెట్ ఫలితం ఇదిగో.. షేర్ మార్కెట్ భారీగా కుప్పకూలింది. ఆదివారం మార్కెట్ తెరుస్తారా లేదా అన్నది ప్రశ్న కాదు, అది ఇంకా ఎంత పడిపోతుందన్నదే అసలు ప్రశ్న అని మేము ముందే చెప్పాం" అని ఆయన అన్నారు. ఈ బడ్జెట్ కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని, కమీషన్లు దక్కించుకోవడానికి, బీజేపీ సొంత వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చడానికే దీన్ని రూపొందించారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. "ఇది బీజేపీ తరహా అవినీతికి కంటికి కనిపించని లెక్కల చిట్టా" అని అఖిలేశ్ అభివర్ణించారు.

అనియంత్రితంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం సమయంలో పన్ను ఉపశమనం కల్పించకపోవడం 'పన్ను దోపిడీ' కిందకే వస్తుందని ఆయన విమర్శించారు. సంపన్నులకు వ్యాపారం, ప్రయాణాల కోసం పదుల రకాల మినహాయింపులు ఇచ్చి, నిరుద్యోగులకు మాత్రం 'ఆశల ఖాళీ పళ్లెం' చూపించారని ఎద్దేవా చేశారు. ఈ బడ్జెట్ వల్ల మధ్యతరగతి ప్రజలు పూర్తిగా మోసపోయినట్లు భావిస్తున్నారని, పేదలు మరింతగా కుంగిపోతున్నారని అన్నారు. రైతులు, కార్మికులు, చిరు వ్యాపారులు టెలిస్కోప్‌తో వెతికినా తమ కోసం ఇందులో ఏమీ కనిపించలేదని, ఇది తీవ్ర నిరాశాజనకమైన, దారుణమైన బడ్జెట్ అని అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు.బడ్జెట్‌పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇది విజన్, మిషన్, దిశానిర్దేశం లేని బడ్జెట్ అని, పూర్తిగా అబద్ధాలతో నిండి ఉందని ఆమె అభివర్ణించారు.

ఢిల్లీ పర్యటనకు బయలుదేరే ముందు కోల్‌కతా విమానాశ్రయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ బడ్జెట్ ద్వారా కేంద్రం దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తోందని ఆరోపించారు."ఈ బడ్జెట్‌కు ఎలాంటి లక్ష్యం లేదు. ఇది పూర్తిగా పేదలు, మహిళలు, రైతులు, యువత, సామాన్యులతో పాటు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు వ్యతిరేకమైనది. విద్యా రంగానికి కేటాయింపులు లేవు. విద్యా సబ్సిడీ, సామాజిక భద్రతా సబ్సిడీ, ఎరువుల సబ్సిడీలను తగ్గించారు. ఇది పూర్తిగా అబద్ధాల కుప్ప" అని మమత తీవ్రంగా విమర్శించారు.

పశ్చిమ బెంగాల్‌కు కేంద్రం ఒక్క పైసా కూడా కేటాయించలేదని ఆమె ఆరోపించారు. "మా రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదు. జీఎస్టీ రూపంలో మా డబ్బును వారే తీసుకెళ్లి, తిరిగి మేమే ఇస్తున్నట్టు గొప్పలు చెబుతున్నారు. ప్రభుత్వాన్ని నడిపే నైతిక హక్కు వారికి లేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు

## టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ బదిలీ... రవిచంద్రకు బాధ్యతలు

- మొదటి పేజి తరువాయి

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కార్యనిర్వహణాధికారి (ఈవో) అనిల్ కుమార్ సింఘాల్ బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు (ఫిబ్రవరి 1న) ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. అనిల్ కుమార్ సింఘాల్‌ను తక్షణమే సాధారణ పరిపాలన విభాగం (జీఏడీ)లో రిపోర్టు చేయాలని ఆదేశించింది. 1993 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అనిల్ కుమార్ సింఘాల్, 2017 మే నుంచి 2020 అక్టోబర్ వరకు తొలిసారి టీటీడీ ఈవోగా సేవలందించారు. అనంతరం గతేడాది సెప్టెంబరులో రెండోసారి ఈ పదవిని చేపట్టారు. కేవలం ఐదు నెలల కాలంలోనే ఆయన బదిలీ కావడం టీటీడీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కాగా, తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడకంపై సిట్ నివేదిక వచ్చిన కొన్ని రోజుల్లోనే ఈ బదిలీ జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఏపీ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ ఒక వరం... ఇది ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్

- మొదటి పేజి తరువాయి

దోహదపడుతుందని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానానికి ఈ బడ్జెట్ మరింత ఊతమిస్తుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల బలోపేతానికి తాము ఇస్తున్న ప్రాధాన్యతకు అనుగుణంగా కేంద్రం 75 శాతం క్రెడిట్ గ్యారెంటీ ఇవ్వడం, రాష్ట్రం తరపున మరో 20 శాతం అందిస్తుండటంతో ఈ రంగానికి భరోసా లభిస్తుందని తెలిపారు. మహిళలు, రైతులు, యువత సాధికారత సాధించేలా ఈ బడ్జెట్ ఉందని, ఇది 2047 నాటికి భారతదేశాన్ని 'వికసిత్ భారత్'గా, అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు బలమైన పునాది వేస్తుందని అన్నారు. ఆర్థిక మంత్రి సమతుల్య బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని, దేశానికి సరైన దిశానిర్దేశం చేసేలా ఉందని కొనియాడారు.

**రవాణా, టెక్నాలజీ రంగాలకు పెద్దపీట**

ఈ బడ్జెట్‌లో ప్రకటించిన మూడు కీలకమైన హైస్పీడ్ రైల్ కారిడార్లు (హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, బెంగళూరు-చెన్నై) ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా అమరావతి, తిరుపతి, పలమనేరు, చిత్తూరు వంటి కీలక ప్రాంతాలు అనుసంధానమవుతాయని తెలిపారు.

అలాగే, రాష్ట్రంలో ఉన్న 'రేర్ ఎర్త్ కారిడార్' ద్వారా విలువైన ఖనిజాలను వెలికితీసి, క్రిటికల్ ఎలక్ట్రానిక్స్ తయారీకి మార్గం సుగమం అవుతుందన్నారు. ఐఎస్ఎం 2.0 కింద సెమీకండక్టర్ల కోసం రూ.40 వేల కోట్లు, టెక్స్‌టైల్ రంగానికి ప్రోత్సాహకాలు ఇవ్వడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు.డేటా సెంటర్లకు 2047 వరకు పన్ను మినహాయింపులు ఇవ్వడం ఒక చారిత్రక నిర్ణయమని చంద్రబాబు అన్నారు. దీనివల్ల భారత్ గ్లోబల్ డేటా హబ్‌గా మారుతుందని, ఇప్పటికే విశాఖకు గూగుల్ వంటి సంస్థలు వస్తున్నాయని గుర్తుచేశారు. ఈ డేటా సెంటర్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అభివృద్ధికి ఊతమిచ్చి, భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో బిల్ గేట్స్ కూడా అమరావతిలో పర్యటించనున్నారని, ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ వంటి నెక్స్ట్ జెన్ టెక్నాలజీలకు ఏపీ చిరునామాగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.


**పర్యాటకం, వ్యవసాయ రంగాలకు ఊతం**

కేంద్ర బడ్జెట్‌లో అరకు ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే అంశాన్ని చేర్చడం హర్షణీయమని సీఎం అన్నారు. దీంతోపాటు పులికాట్ సరస్సు అభివృద్ధికి నిధులు కేటాయించడం వల్ల ఫ్లెమింగో వంటి అరుదైన పక్షుల సంరక్షణకు, పర్యాటక వృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈస్ట్ కోస్ట్ కారిడార్, అంతర్గత జలరవాణాకు నిధులు కేటాయించడం ద్వారా రాష్ట్రంలోని వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతం లాజిస్టిక్స్ పరంగా గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు.

కొబ్బరి, జీడి, కోకో, చందనం వంటి ఉద్యాన పంటలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా రాయలసీమను ప్రపంచంలోనే అత్యుత్తమ హార్టికల్చర్ క్లస్టర్‌గా తీర్చిదిద్దుతామని, 'పూర్వోదయ' పథకం నిధులు ఇందుకు దోహదపడతాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'సంజీవని' ప్రాజెక్టు ఈ ఏడాది గేమ్ ఛేంజర్‌గా మారుతుందని, ఇది బయోసైన్స్‌లో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతుందని చంద్రబాబు తెలిపారు. 2019-24 మధ్య వారసత్వంగా వచ్చిన సమస్యలను పరిష్కరించుకుంటూ, కేంద్ర బడ్జెట్ అందించిన అవకాశాలను అందిపుచ్చుకుని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# పట్టించుకోని హెచ్చరిక బోర్డులు..పారిశుధ్యం అధ్వాన్నం

**ఏలూరు ఫిబ్రవరి 1 పెన్‌పవర్ :** దెందులూరు గ్రామ పంచాయితీ పరిధిలో పారిశుధ్యం ఎక్కడ పడితే అక్కడ పారబోస్తుండడంతో పారిశ్యుం క్షీణించి వీధులలో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటుంది.క్లాప్ మిత్రాలు ఇంటింటా చెత్త సేకరించక పోవడం వల్ల ఈ పరిస్థితి నెలకొంటుందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.చెత్త సేకరణకు ఉపయోగించే ట్రాలీలు,డబ్బాల కొరతతో పాటు,క్లాప్ మిత్రాల కొరత సచివాలయాలను వెన్నాడుతోంది.వచ్చిన ట్రాలీలు,డబ్బాలు పారిశుధ్య కార్మికులకు అందజేయడానికి శుభముహూర్తం కొరకు మండల కార్యాలయంలో ఎదురు చూస్తున్నాయి.గ్రామంలోని వెలంపేటలో హెచ్చరిక బోర్డువద్ద పారిశుధ్యం పారబోస్తున్నారు.దీని వలన వీదిలోని రహదారిపై పారిశుధ్యం క్షీణించి దుర్గంధం వెలువడి దోమలు వ్యాప్తి చెంది కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పర్యవేక్షణాధికారులు చర్యలు తీసుకొని పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని వెలంపేట వాసులు కోరుతున్నారు.



పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## ట్రాక్టర్ పై గడ్డి వేస్తూ జారిపడిన వ్యక్తి మృతి



**వై రామవరం,పెన్ పవర్, ఫిబ్రవరి 1:** వై.రామవరం లో ఆదివారం ట్రాక్టర్ పై గడ్డి వేస్తూ ప్రమాదవశాత్తు జారిపడి ఓ వ్యక్తి మృతి చెందాడని పోలీసులు తెలిపారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామములో కోంధు జాతికి చెందిన గిరిజనుడు కొర్రా సీతారాములు (50) మృతి చెందాడని తెలిపారు. పడాల వీరబాబు కు చెందిన ట్రాక్టర్ పై గడ్డి వేసేందుకు సీతారాములు, జాంబ్రి,రాజు అనే వ్యక్తులు కూలికి వెళ్లారని తెలిపారు. సీతారాముల అనే వ్యక్తి ట్రాక్టర్ పైకి ఎక్కి గడ్డి వేస్తుండగా జారి పడిపోయాడని తెలిపారు. అపస్మార స్థితిలో ఉన్న అతనిని కుటుంబీకులు స్థానిక ఆసుపత్రికి తరలించారు అన్నారు. అప్పటికే సీతారాములు మృతి చెందినట్లు డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పృథ్వి యాదవ్ తెలిపారు.

## మాజీమంత్రి అంబటి రాంబాబు గృహముపై దాడి



**వి.ఆర్.పురం పెన్.పవర్.పిబ్రవరి.1:**తిరుమల తిరుపతి ప్రసాదం లడ్డూలో కల్తీ నెయ్యి వాడా రని సూత్రధారులు తిరుమల తిరుపతి అప్పటి టీటీడీ చైర్మన్,బుమన కరుణాకర్ రెడ్డి వైవి సుబ్బారెడ్డి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్,రెడ్డికు వాటాలు ఉన్నాయని లేఅవుట్లు ఫ్లెక్సీలు తెలుగుదేశంపార్టీ నాయకులు పెట్టడం జరిగింది.దానికి స్పందించిన మాజీమంత్రి అంబటి రాంబా బు,మీడియాతో మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థా నం లడ్డు ప్రసాదంలో ఎటువంటి కల్తీ జరగలేదని,సిబిఐ కోర్టుకి ఇచ్చిన ఛార్జి సీట్,లో తెలపడం జరిగిందని,కోర్టు కూడా లడ్డులో కల్తీ నెయ్యి వాడలేదని స్పష్టం చేయడం జరిగిందని,ఈసమస్యను జీర్ణించుకోలేని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజల నాడిన మళ్లించడానికి మాజీ ముఖ్యమంత్రి,జగన్మోహన్ రెడ్డి,భూమన కరుణాకర్ రెడ్డి వైవి సుబ్బారెడ్డి,ఫోటోలు ఫ్లెక్సీలు ఏసి ట్రాఫిక్,ను డైవర్ట్ చేస్తున్నారని,ఇది మంచి పద్ధతి కాదని వెంటనే ఆ ఫ్లెక్సీల ను తీసివేయాలని,లేకుంటే నేనే ఆ ఫ్లెక్సీలను తీసేస్తానని, మీడియా సమావేశంలో మాట్లాడి వెళుతుండగా మాజీ మంత్రి పర్యటిస్తున్న కారు అడ్డగించి గొడవ చేయడం జరిగింది.అంబటి రాంబాబు గృహానికి వెళ్లి,కారు ఇల్లు విలువైన వస్తువులను ధ్వంసంచేశారని,ఈ దాడిని వి.ఆర్. పురం వై.ఎస్.ఆర్.సి.పి.మండల కమిటీ తీవ్రంగా ఖండి స్తుందని,ఒక ప్రకటనలో మీడియాకుతెలిపారు.రాష్ట్ర ప్రజ లకు ఇచ్చిన హామీలనువెంటనేఅమలుచేయాలని,అమ లుచేయకపోతే ప్రజల నుండి వ్యతిరేకత రానున్న రోజుల్లో వస్తుదని,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు పరాజయం తప్పదు.నీచమైనరాజకీయాలు చేయడం సరైన పద్ధతి కాదని,ఊహించని,పరాజయం రాష్ట్రముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు తప్పదంటూ విమర్శిం చారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య,ఆర్థిక విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ,జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాల కృష్ణ,ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు,మండల నాయకులు వడ్డాణపు చిన రాజారావు,వై.సి.పి.యూత్, నాయకులు మోడెం నరేష్,రాజుపేట ఉపసర్పంచ్ రాంబా బు ముత్యాలజయరాజు,వై.సి.పి.పార్టీ కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# మహిళా పారిశ్రామిక శక్తికి సీడీఐపీసీ నైపుణ్య శిక్షణతో కొత్త జీవనోపాధి

### జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి1:**గ్రామీణ మహిళలకు స్థిరమైన ఆదాయ మార్గాలు కల్పించడమే లక్ష్యంగా తూర్పు గోదావరి జిల్లా యంత్రాంగం పర్యావరణహిత పారిశ్రామిక కార్యకలాపాలకు విస్తృత ప్రోత్సాహం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు.

తూర్పు గోదావరి జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కేంద్ర జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కేంద్రం ఏర్పాటు చేసి, మహిళా పారిశ్రామిక వేత్తల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - సెర్ప్ పర్యవేక్షణ సీడీఐపీసీ ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామీణ మహిళలకు నైపుణ్యాధారిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూన్నట్లు తెలిపారు.ఉత్పత్తులు తయారు చేసే క్రమంలో పర్యావరణాన్ని కాపాడుతూ ఆదాయం పొందే అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. పర్యావరణహిత సువాసన కొవ్వొత్తులు, పాట్ పోట్పొరీ వంటి విలువ జోడించిన ఉత్పత్తుల తయారీపై శిక్షణలు నిర్వహిస్తున్నారు.జనవరి 29 నుండి ఫిబ్రవరి 2, 2026 వరకు కడియం ఎంపిడీఓ కార్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), వెంకటరమన్నగూడెం కేంద్రాలలో ఈ శిక్షణ కార్యక్రమాలు బ్యాచ్‌ల వారీగా జరుగుతున్నాయనీ కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. ఇప్పటివరకు రెండు బ్యాచ్‌లలో 46 మంది మహిళలకు శిక్షణ అందించబడిందన్నారు.

కృష్ణ బ్లిస్ సంస్థ సహకారంతో 100 శాతం సోయాబీన్ వెక్స్, సహజ సువాసన తైలాలు ఉపయోగించి పొగ రాని, ఆరోగ్యానికి హానికరం కాని సువాసన కొవ్వొత్తుల తయారీపై ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నారు. వైఎస్సార్ ఉద్యానవన విశ్వవిద్యాలయం సమన్వయంతో పాట్ పోట్పొరీ ఉత్పత్తుల అభివృద్ధిపై శాస్త్రీయ అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో పుష్ప వ్యర్థాలు, సేంద్రియ అవశేషాలను ఉపయోగించి విలువ జోడించిన ఉత్పత్తులు తయారు చేయడం, నాణ్యత నియంత్రణ, పర్యావరణహిత ప్యాకేజింగ్, బ్రాండింగ్, ధర నిర్ణయం, సూక్ష్మ స్థాయి పారిశ్రామిక మోడల్స్ వంటి అంశాలపై నిపుణుల మార్గదర్శకత్వం అందిస్తున్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - సెర్ప్ పర్యవేక్షణ లో ఎగుమతి ప్రమాణాలకు అనుగుణంగా ఉత్పత్తి తయారీపై కూడా ఉద్యాన శాస్త్ర నిపుణులతో కలిసి అవగాహన, మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం జరుగుతోందని వెల్లడించారు. శిక్షణ పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందించి, భవిష్యత్తులో మార్కెట్ అనుసంధాన అవకాశాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల స్వయం సహాయక సంఘాల మహిళలు సీడీఐపీసీ, తూర్పు గోదావరి జిల్లా కార్యాలయాన్ని కార్యాలయ సమయాల్లో ఫోన్ నంబర్ : 9959440921 ను సంప్రదించవచ్చునీ తెలిపారు.

## తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అడపా ఫ్యామిలీ..



**కోరుకొండ, పెన్ పవర్, ఫిబ్రవరి1:** రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా ఆయన ఫ్యామిలీతో ఆదివారం ఉదయం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం తన జన్మదినం సందర్భంగా స్వామివారిని ఫ్యామిలీతో దర్శించుకుంటానని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ విఐపి ప్రోటోకాల్ బ్రేక్ దర్శనం చేసుకోవడం జరిగిందని వేద పండితులు ఆశీర్వచనం కూడా తీసుకున్నామని ఆయన తెలియజేశారు.

## ఘనంగా నరేంద్రపురం త్రిమూర్తులు స్వామి కళ్యాణ మహోత్సవము..



- ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కుటుంబ సమేతంగా
- ఎమ్మెల్యే మనవరాలకు స్వామి వారి సన్నిధిలో తులాభారం..




**కోరుకొండ, పెన్ పవర్, ఫిబ్రవరి 1:**నరేంద్రపురం గ్రామంలో శ్రీ త్రిమూర్తులు స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభంవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది.

అనంతరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మనవరాలు కైతా పవన్ ని స్వామివారి సన్నిధిలో తులాభారం వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన,తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, భక్తులు భారీగా పాల్గొన్నారు.


# సంపద కేంద్రమా .. వసతి గృహమా ..?



**ఏలూరు ఫిబ్రవరి 1 పెన్‌పవర్ :** దెందులూరు మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్యం జీరో మేనేజ్‌మెంట్ కోసం సంపద కేంద్రాల నిర్వహణ అమలు జరుగుతోంది.సంపద కేంద్రాల్లో వర్మీ కంపోస్ట్ తయారు చేయడానికి రైతుల నుండి పేడ సేకరించి,వారికి 50శాతం వర్మీ ఇచ్చుటకు ఒప్పందం చేసుకోవాల్సి ఉంది.అటువంటి కార్యక్రమాలను చేపట్టకుండా పంచాయితీ సిబ్బంది నిర్లిప్తత ప్రదర్శిస్తున్నారు. కాగితాల్లో మాత్రం సంపద సృష్టిస్తున్నట్లు చూపెడుతున్నారు. దెందులూరు మండలంలో 15,పంచాయితీలు ఉన్నాయి.రూ.లక్షలు వెచ్చించి 2019-24లో అన్ని చోట్ల సంపద కేంద్రాలు నిర్మించారు.నిర్వహణ లోపంతో అన్ని గ్రామాల్లో నిరుపయోగంగా తయారయ్యాయి.

సానిగూడెం సంపదకేంద్రం :



సానిగూడెం గ్రామంలో నిర్మించిన సంపద కేంద్రం వసతిగృహంగా మారింది.అక్కడ ఒక కుటుంబం నివాసం ఉంటోంది.క్లాప్ మిత్రాలు గ్రామంలో ఎస్సీ కాలనీలోను,బిసి కాలనీల్లోనూ సేకరించిన చెత్తను సంపద కేంద్రానికి తరలించడం లేదు.సంపద కేంద్రంలో వర్మీ కంపోస్ట్ తొట్టేలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి.ఇంటింటా చెత్త సేకరణకు పంపిణీ చేసిన డబ్బాలలో తడి పొడి చెత్తను రహదారుల వెంబడి,చెరువుల వద్ద పారబోసి నిప్పు పెడుతున్నారు.ఫలితంగా పారిశుధ్యం నానాటికీ లోపిస్తోంది.అధికారులు,సిబ్బంది కేంద్రాలను వినియోగంలోకి తేవాలని గ్రామీణ ప్రజలు,రైతులు, కోరుతున్నారు.

గాలాయిగూడెం సంపద కేంద్రం :




జగనన్న కాలనీకి వెళ్ళే రోడ్‌లో సంపద నిర్మించారు.సంపద కేంద్రానికి వెళ్లే దారి సక్రమంగా లేదు.రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన సంపద కేంద్రం నిరుపయోగంగా మారింది.భవన నిర్మాణ వ్యర్ధాలు,గ్రామంలో సేకరించిన చెత్త సంపద కేంద్రానికి వెలుపల రహదారి పక్కన గుట్టలు,గుట్టలుగా దర్శనమిస్తున్నాయి.సంపద కేంద్రంలో కొంత మంది వ్యక్తులు సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఇక్కడ అన్ని సదుపాయాలు ఉన్నా సంపద కేంద్రంలో వర్మీ కంపోస్ట్ ఎరువు తయారు చేయడం లేదు. మండల స్దాయి అధికారులు స్పందించి సంపద కేంద్రాలను వినియోగంలోకి తెచ్చి సంపద సృష్టిస్తే గ్రామంలో పారిశుధ్యం మెరుగుపడి,గ్రామ పంచాయితీకి ఆదాయం సమకూరి ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది.

# గ్రామీణ ప్రజలు ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలి





- తపాల శాఖ పోస్టల్ బ్యాంకు సేవలపై అవగాహనా సదస్సు
- కాకినాడ ఐపీపిబి బ్రాంచ్ మేనేజర్ కె. రాజ్‌కుమార్

**గంగవరం పెన్ పవర్, జనవరి 31:**నాబార్డ్ సౌజన్యంతో గంగవరం మండలం మోహనపురం గ్రామంలో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపీపిబి) ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కురసం అక్కమ్మ హాజరుకాగా, మాజీ జడ్పీటీసీ వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ వెంకటలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ కె. శ్రీనివాస్ దొర తదితరులు పాల్గొన్నారు.ఈ సదస్సును ఉద్దేశించి ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ కాకినాడ బ్రాంచ్ మేనేజర్ కె. రాజ్‌కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉన్న బ్యాంకింగ్ సేవలను వివరించారు. డోర్ స్టెప్ బ్యాంకింగ్ ద్వారా ఇంటి వద్దకే బ్యాంకింగ్ సదుపాయాలు అందుతున్నాయని తెలిపారు. అలాగే జీవిత బీమా పథకాలు, ప్రమాద బీమా పథకాలపై అవగాహన కల్పించారు.కేవలం సంవత్సరానికి రూ.550 ప్రీమియం చెల్లిస్తే రూ.10 లక్షల ప్రమాద బీమా లభిస్తుందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ నగదు బదిలీలు నేరుగా పోస్ట్ ఆఫీస్ ఖాతాలో సులభంగా పొందవచ్చని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ మేనేజర్ బాలాజీ రాజు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కలిసి పని చేద్దాం: ఎమ్మెల్యే బొలిశెట్టి





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 01.** గ్రామాల అభివృద్ధికి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.గూడెం మండలం కడియద్ద గ్రామంలో ఆదివారం పంచాయతీ మాజీ అధ్యక్షులు పరిమి వెంకటేశ్వరరావు ,(బోపయ్య) మిత్రబృందం, 100 మంది కార్యకర్తలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని విడిచి జనసేన పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి పార్టీలైన జనసేన టిడిపి బిజెపి పార్టీలు బలంగా ఉండాలని కలిసికట్టుగా పనిచేసే గ్రామాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవం అయితే ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీల ద్వారా గ్రామాభివృద్ధికి అవకాశాలు ఉంటాయని అన్నారు. కష్టకాలంలో వెన్నంటి ఉన్న పార్టీ కార్యకర్తలకు తాను అన్నగా ఉంటానని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యంతో భారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉందని, ప్రభుత్వం ఆ దిశగా ముందుకు వెళుతుందన్నారు. వైసీపీ నాయకులు అసత్య ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని కూటమి కార్యకర్తలు వీరికి దీటుగా సమాధానం ఇవ్వాలని అన్నారు. తిరుపతి ప్రసాదంలో కల్తీ జరిగిందని సిట్ నివేదిక ఇచ్చినప్పటికీ వైసిపి నాయకులు అడ్డగోలుగా వాదిస్తున్నారని విమర్శించారు. వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలు వైసిపి నైజాన్ని తెలియజేస్తున్నాయని అన్నారు. ఓటమి ప్రభుత్వం సామరస్యంతో పనిచేస్తుందనే విషయాన్ని వైసిపి నాయకులు గుర్తించాలని, రెచ్చగొట్టే ధోరణి మానుకోవాలని హితవు పలికారు. గూడెం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు అడపా ప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలోకడియద్ద మాజీ సర్పంచ్ నేకూరి కిరణ్, పెంటపాడు మండల అధ్యక్షులు పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు,జనసేన మండల కార్యదర్శి దుర్గారావు, గట్టెం రాంబాబు, గట్టిం జన్నయ్య, గట్టిం అయ్యప్ప, గట్టిం సత్యనారాయణ, గట్టిం సాగర్, పొట్టి గర్ల తేజ, నవీన్ , జలపర్తి నాగేశ్వరావు, కూరాకుల యేసు, బైపో మహంకాళి,వెంకట్రావు, పెనుమాక సురేష్, జలపర్తి రవీంద్ర, సూరయ్య, కున పాముల రామారావు, చంద్రం, నూతంగి రాజు, జలపర్తి శ్యాంబాబు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలపై దాడి కేసులో చికిత్స పొందుతూ మహిళా మృతి



**త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేసిన మహిళలు, బంధువులు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి1** ఈ నెల 14వ తేదీన స్థానిక కోట గుమ్మం కందకం రోడ్డు వద్ద ఫ్యాన్సీ బండి పెట్టుకొని జీవనోపాధి పొందుతున్న అక్క చెల్లెలు, ఆమె తల్లి పైన దాడికి కొందరు వ్యక్తులు దాడి చేసి గాయపరిచిన సంఘటనలో వృద్ధురాలు కొర్నాని అన్నపూర్ణ చికిత్స పొందుతూ చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందింది. ఈ మేరకు బాధితులు అక్క చెల్లెల్లు పడాల శ్రీదేవి ,పడాల శ్రీదుర్గలు స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసే ప్రయత్నాలు చేయగా పోలీసులు కేసు నమోదు చేయలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. స్థానిక మీడియా వద్ద మృతురాలు బంధువులు పడాల శ్రీదేవి ,పడాల శ్రీదుర్గలు మాట్లాడుతూ, తమ తండ్రి వ్యాయామ కళాశాల నడుపుకునే వారిని పక్షవాతం రావడంతో నిర్వహణను నిలుపుదల చేయడంతో, ఆ స్థలాన్ని పడాల శ్రీను, నాగరాజు, చిన్ని నవీను, దుర్గేష్ రూ. 11 లక్షలకు అక్రమంగా అమివేసినట్లు ఆరోపించారు. ఆ తర్వాత ఫ్యాన్సీ బండి పెట్టుకొని జీవనోపాధి చెందుతున్న తమపై పడాల శ్రీను అనుచరులు మామూళ్ళు, బెదిరిస్తున్నారని, దాడులు చేస్తున్నారని ఆరోపించారు. వారు చేసిన దాడిలో తమ అమ్మమ్మ తీవ్రంగా గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకోవడం జరిగిందన్నారు. అయితే ఆదివారం వృద్ధురాలు మృతి చెందింది. దాంతో త్రీ టౌన్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ సంఘటనపై ఇన్స్పెక్టర్ వి ఏ రావు సంప్రదించగా, బంధువులు మధ్య గొడవలని, గతంలో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

# ఘనంగా ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ కోనా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం





**పెన్ పవర్ ఉంగుటూరు । జనవరి 01**

సుమారు 4 వేల మందితో వైభవంగా జరిగిన ప్రమాణస్వీకార మహోత్సవం

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ కోనా శ్రీనివాసరావు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 4 వేల మంది ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు హాజరై కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర ఐవీఎఫ్ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాసగుప్త, మహారాష్ట్రకు చెందిన ఐవీఎఫ్ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు రమేష్ అగ్రవాల్ (మాజీ ఎమ్మెల్యే), చలనచిత్ర నిర్మాత అంబికా కృష్ణ, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

ముందుగా అతిథులు వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాసవి మాత ఆలయం నుంచి కమ్మ కళ్యాణ మండపం వరకు సుమారు 100 కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా, ప్రత్యేక పాటలు, పూలవర్షం మధ్య కళ్యాణ మండపానికి చేరుకున్న అతిథులకు ఘన స్వాగతం లభించింది. తెలంగాణ రాష్ట్ర ఐవీఎఫ్ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాసగుప్త పర్యవేక్షణలో డాక్టర్ కోనా శ్రీనివాసరావు రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మహిళా విభాగం, యువజన విభాగం, సేవా కార్యక్రమాలకు సంబంధించిన వివిధ రాష్ట్ర, జిల్లా కమిటీలు కూడా ప్రమాణ స్వీకారాలు చేశాయి.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి టీజీ వెంకటేష్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు, కొనిజేటి రోశయ్య వంటి మహనీయులను కులాలకు, సామాజిక వర్గాలకు పరిమితం చేయడం సరికాదని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చేపడుతున్న సేవా కార్యక్రమాలు అర్హులైన వారికి అందకపోతే ఐవీఎఫ్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. వ్యాపార రంగంలో ఉన్న వైశ్యులు ప్రభుత్వ విధానాల కారణంగా కొన్ని సందర్భాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రానున్న మూడు సంవత్సరాల్లో కోటి రూపాయల విలువైన సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు రావడం గర్వించదగ్గ విషయమని డాక్టర్ కోనా శ్రీనివాసరావును ప్రశంసించారు.

తెలంగాణ రాష్ట్ర ఐవీఎఫ్ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాసగుప్త మాట్లాడుతూ సేవ చేయాలనే దృక్పథం ఉన్న ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగించాలని, కులమతాలకు అతీతంగా సమాజ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. చలనచిత్ర నిర్మాత అంబికా కృష్ణ మాట్లాడుతూ "సేవా కార్యక్రమాలకు మారుపేరు కోనా శ్రీనివాసరావు" అని కొనియాడారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పేదలు, ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటు, పెనుగొండ గ్రామాన్ని 'వాసవి పెనుగొండ'గా అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలకు కృషి చేస్తామని వెల్లడించారు.

"ప్రజాసేవే లక్ష్యం" డాక్టర్ కోనా శ్రీనివాసరావు రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం డాక్టర్ కోనా శ్రీనివాసరావు భావోద్వేగంగా మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఐవీఎఫ్ సంస్థను మరింత బలోపేతం చేసి ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఆర్యవైశుల సంక్షేమాన్ని తన బాధ్యతగా భావిస్తూ వారికి అన్ని విధాలా అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లో మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు, మాజీ సీఎం రోశయ్యల 300 విగ్రహాలను తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేస్తానని ప్రకటించారు.

తన పుట్టినరోజు సందర్భంగా పేదలకు సేవ చేయడం జీవితంలో లభించిన గొప్ప అవకాశమని పేర్కొంటూ, సమాజ సేవే నిజమైన పండుగ అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 20 ల్యాప్‌టాప్‌లు, పేద మహిళలకు 30 కుట్టు మిషన్లు, 100 గ్రైండర్లు పంపిణీ చేయడంతో పాటు ఉచిత వైద్య సేవలు, మందులు అందజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

ప్రత్యక్ష రాజకీయాలకు దూరం

తనకు సేవ చేయాలనే దృక్పథమే ప్రధానమని, అందుకు రాజకీయాల్లో ఉండాల్సిన అవసరం లేదని డాక్టర్ కోనా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. కోవిడ్ కాలంలో లక్షలాది మందికి మందులు అందించినట్లు గుర్తు చేశారు. అధికారం ఉంటే సేవకు తోడ్పడుతుందే తప్ప అధికారం కోసం రాజకీయాల్లోకి రానని, నామినేటెడ్‌గా రాజ్యసభకు అవకాశం వస్తే స్వీకరించేందుకు సుముఖంగా ఉంటానని తెలిపారు.

## సానిగూడెం ఎస్సీకాలనీ ...వసతులకు దూరం





**ఏలూరు ఫిబ్రవరి 1 పెన్‌పవర్ :** దెందులూరు మండలం సానిగూడెం పంచాయితీ పరిధిలోని ఎస్సీకాలనీ లో డ్రైనేజీ సమస్యలు,పలు వీధులలో రోడ్లకు అప్రోచ్ రోడ్లు లేక రాకపోకలకు, ఇబ్బందులు పడుతున్నామని స్దానికులు చెబుతున్నారు.ఎస్సీ చెరువు గట్టు నుండి కాలనీలోకి వెళ్లే దారిలో గత ప్రభుత్వ హయాంలో డ్రైనేజీ నిర్మించారు.నిర్మాణ సమయంలో విధ్యుత్ స్దంబాలను డ్రైనేజీలో తొలగించకుండా డ్రైనేజీ నిర్మాణం చేశారు.దీనికి సంభందించి విద్యుత్ స్దంబాలను తొలగించడానికి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో విద్యుత్ స్దంబాలు డ్రైన్ మద్యలో ఉండి పోయాయి.మరోపక్క మురుగుపారడానికి ఆటంకంగా మారింది.డ్రైన్ పై నుండి పంట పొలాలకి గ్రావెల్ తో డ్రైన్ మూడివేయడంతో మురుగునీరు పారుదలకు ఆంటం ఏర్పడుతోందని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.కాలనీలో చేపట్టిన అంతర్గత రహదారికి,వీదిలోని రోడ్లకు అప్రోచ్ రోడ్,డ్రైన్ పై పలకలు ఏర్పాటు చేయకపోవడంతో ఆవీదిలో పాదచారులు,వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.కాలనీలో సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాల ని కోరుతున్నారు.

## ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి 1;** మండల పరిధిలో చదువుతున్న ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఆధార్ నమోదు చేయవలసిందిగా ఆదేశించ ఉన్నందున ఈ ఆధార ప్రత్యేక క్యాంపు లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో కే వెంకటలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని రెండవ తేదీ నుండి ఆరో తేదీ వరకు ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సచివాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ప్రత్యేక ఆధార క్యాంపులు నిర్వహించ నున్నట్లు ఆమె తెలిపారు. ఐదు సంవత్సరాల నుండి 17 సంవత్సరాల లోపు వారు అందరికీ ఆధార్ నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఈ ఆధార్ నమోదు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు.

## రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం

- 250 మంది గిరిజనులకు ఉచిత వైద్య సేవలు





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 1:** రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల, రాజమండ్రి వారి ఆధ్వర్యంలో రంపచోడవరం మండలం సిరిగిందలపాడు గ్రామంలోని గిరిజన సంచార వైద్యశాలలో ఆదివారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 250 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందించామని ఆయన పేర్కొన్నారు.శిబిరంలో డాక్టర్ పోతుల రామారావు, డాక్టర్ దాసరి ఉమా మహేష్ తదితర వైద్యులు పాల్గొని రోగులను పరీక్షించి చికిత్స అందించారు.ఈ సందర్భంగా 74 మందికి రక్త పరీక్షలు, 10 మందికి థైరాయిడ్ పరీక్షలు, 12 మందికి ఈసీజీ, 11 మందికి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించినట్లు స్వామీజీ వివరించారు. అలాగే శిబిరంలో పాల్గొన్న రోగులకు, సహాయకులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ వైద్య శిబిరంలో రామకృష్ణ మిషన్ సిబ్బందితో పాటు వైద్య సేవల సమన్వయకర్త కానుమొను శ్రీనివాస్, వాలంటీర్ దాసరి పెద్ద అప్పారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఓహెచ్ ఆర్ ఫ్యూజ్ బాక్స్



**ఏలూరు ఫిబ్రవరి 1 పెన్‌పవర్ :** దెందులూరు మండలం సానిగూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీ ఓహెచ్ ఆర్ బాక్స్ స్దంభానికి బిగించకుండా ఓహెచ్ ఆర్ వాల్వ్ పక్కన నేల మీద పెట్టి దానిపై ఫ్లెక్సీ గుడ్డ కప్పిఉంచారు.వర్షం వచ్చినప్పుడు తడిచి కొన్ని సార్లు మోటార్ ద్వారా నీరు తోడుటకు అంతరాయం ఏర్పడుతోందని కాలనీ వాసులు చెబుతున్నారు.ఫ్యూజ్ బాక్స్ నేలపై ఉండటంతో అటుగా సంచరించే మూగజీవాలు,చిన్నపిల్లలు ప్రమాదాలకు గురయ్యేఅవకాశం ఉంది.ఫ్యూజ్ బాక్స్ స్దంబానికి బిగించి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# పద్మాక్షి నగర్ లో ఘనంగా ముగిసిన సూర్యారాధన మహోత్సవాలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫైబ్రవరి 1:**
దశమ వార్షిక మాఘమాస సందర్భంగా పక్షదీక్షగా జరుగుచున్న శ్రీ సూర్యారాధన పూర్వక శ్రీ మహాలక్ష్మి సహిత ఉచిత సౌభాగ్య కోటి కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా ముగిసింది. కోలమూరు శివారు వద్ద పద్మాక్షి నగర్ లో బ్రహ్మశ్రీ వడలి కుమార శర్మ నేతృత్వంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి “శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణము ఘనంగా జరిపించారు. పద్మాక్షి నగర్ పరిసర ప్రాంతాలు వేదమంత్రాలతో మార్మోగాయి. భక్తులు ఆనంద పారవశ్యంతో కళ్యాణ క్రతువును తిలకించారు. స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు హోమాలు ఘనంగా జరిగాయి. అనంతరం 11 గంటలకు “మహా పూర్ణాహుతి“ నిర్వహించారు. అనంతరం అవభృథ స్నానం జరిగింది. భక్తులు భారీగా తరలి రావడంతో పద్మాక్షి నగర్ లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఈ సందర్భంగా నిర్వాహకులు వడలి కుమార శర్మ మాట్లాడుతూ, వచ్చే ఏడాది మాఘమాసం సందర్భంగా భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఆ మహాలక్ష్మి అమ్మవారి దయ, కరుణ, కృపా కటాక్షాలతో లోక కళ్యాణం జరగాలని ఈ మాఘమాస పక్ష దీక్షను నిర్వహించినట్టు తెలిపారు.
ఈ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# వృద్ధులసమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే

- బియ్యంపంపిణీ కార్యక్రమంలో టిడిపినాయకులు



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఫిబ్రవరి.1:**మండలంలో రేఖపల్లి,వెలుగు కార్యాలయం వద్ద మండల ప్రజల సమస్యలపై ఇటీవల జరిగిన ప్రజా దర్బార్,కార్య క్రమం రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిర్యాల శిరీషదేవి,సంబంధిత అధికారులు ఆద్వర్యంలో నిర్వహిం చడం జరిగింది.జరిగిన ప్రజాదర్బార్,లోమా వృద్ధులకు రేషన్,బియ్యంగృహాల వద్దకు వచ్చిఇవ్వడంలేదని,కొంద రు ఫిర్యాదు చేశారు.ఎమ్మెల్యే మిర్యాలశిరీషదేవి,స్పంది స్తూ మండలంలోని రేషన్,డీలర్లు వృద్ధుల గృహాలకు వెళ్లి, రేషన్,బియ్యం ఇవ్వాలని,సంబంధిత అధికారులకు ఆదే శాలు జారీచేశారు.ఎమ్మెల్యే మిర్యాలశిరీష దేవి,ఆదేశాను సారం ఈనెల ఒకటవ తారీకురోజున లేవలేని,వృద్ధులగృ హాలవద్దకు స్థానిక వీ.ఆర్వో,రేషన్,డీలర్లును గృహాలకుతీ సుకొనివచ్చిరేషన్,బియ్యం పంపిణీచేశారు.బియ్యం పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# మాజీ మంత్రి అంబటి రాంబాబు దుర్భాషలాడి అనుచిత వ్యాఖ్యలు.. చేసినందుకు

- అంబటి రాంబాబును అరెస్ట్ చేయాలి అని డిమాండ్.





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 01:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి. వలవల మల్లికార్జునరావు (బాబ్జి) ఆధ్వర్యంలో
విలేకరుల సమావేశంలో పాల్గొన్న.. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ మాట్లాడుతూ నిన్నటి రోజున సీఎం చంద్రబాబుపై వైయస్సార్సీపి నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు దుర్భాషలాడి అనుచిత వ్యాఖ్యలు.. చేసినందుకు
అంబటి రాంబాబును అరెస్ట్ చేయాలి అని డిమాండ్ చేశారు
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబును తక్షణమే అరెస్ట్ చేయాలని కోరారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అని కూడా చూడకుండా ఈ వైసీపీ నాయకులు తమ నోటికి ఏది వస్తే అది మాట్లాడి కుటుంబ సభ్యులను కూడా వదలకుండా ఇలా భూతులు మాట్లాడడం సరైన పద్ధతి కాదు ఈ అంబటి రాంబాబు పై కఠిన చర్యలు తీసుకుని భవిష్యత్తు కాలంలో మరెవరు కూడా ఈ విధంగా మాట్లాడడానికి భయపడే విధంగా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ లేకుంటే రాష్ట్రమంతటా తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఉవ్వెత్తున తిరగబడి ఈ వైసీపీ నాయకులను రోడ్డు మీద తిరగకుండా చేస్తామని హెచ్చరించారు.
సీఎం గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు..
ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవన నిర్మాణం మరియు ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్.. వలవల మల్లికార్జునరావు (బాబ్జి), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్.. ఆకాశపు స్వామి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ కార్పోరేషన్ డైరెక్టర్ పద్మనాభుని మురళీమోహన్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బివిసి కృష్ణమోహన్, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాతూరి రాంప్రసాద్ చౌదరి, తాడేపల్లిగూడెం నియోజకవర్గం రూరల్ మండల అధ్యక్షులు పరిమి రవికుమార్,తెలుగు యువత అధ్యక్షులు గంధం సతీష్ పట్టణ అధ్యక్షులు పట్నాల రాంపండు గారు, మాజీ ఖఎఎ వైస్ చైర్మన్.. శనగన శ్రీనివాస్ గౌడ్ ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నల్లమిల్లి గోపిరెడ్డి , పట్టణ సెక్రటరీ ముత్యాల శ్రీనివాస్, అంబటి వాసు , ఉలింగల చిన్నా, తిరుమల రావు, మార్లపూడి మహేష్ , తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రం సేవలు ప్రశంసనీయం





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 1:**శ్రీ వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రం గడిచిన 50 ఏళ్లుగా చేస్తున్న సేవలు నిరుపమానమని పలువురు కొనియాడారు. స్వర్ణోత్స వేడుక లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ప్రముఖులు
. ఒక సంస్థ ఏభై ఏళ్ళనుంచి నిరంతరాయంగా సేవలు అందించడం సామాన్యం కాదన్నారు. బొమ్మూరులోని శ్రీ వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రం స్వర్ణోత్సవం వేడుక ను కేంద్ర ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేంద్రం అధ్యక్షుడు పతివాడ రామరాజు అధ్యక్షత వహించారు. ఆర్ ఎస్ ఎస్ అఖిల భారతీయ సహ సర్ కార్యవాహ ముకుంద సి ఆర్ ముఖ్య అతిధిగా పాల్గొంటూ, ఆర్ ఎస్ ఎస్ నేతృత్వంలో 50ఏళ్లుగా చేసిన కృషి కారణంగా వ్యాధి తగ్గుముఖం పట్టడం అభినందనీయ మన్నారు. మత్తు పదార్థాల నివారణకు , సమాజంలోని రుగ్మతల నివారణకు యువత కృషి చేయాలన్నారు. రాష్ట్ర పర్యాటక, సంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సనాతన ధర్మం కోసం ఈ కేంద్రం చిత్తశుద్ధితో కృషిచేస్తూ 50ఏళ్ళ ప్రస్థానానికి చేరుకోవడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కల్సి పనిచేస్తే ఫలితాలు సాధించవచ్చుననీ, ఈ సంస్థకు ప్రభుత్వ పరంగా, సహకారం చేస్తానన్నారు. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ హిందూ ఐక్యత కోసం కృషి చేస్తూనే, సేవా కార్యక్రమాల్లో ఆర్ ఎస్ ఎస్ ఆదర్శంగా ఉంటోందని ప్రశంసించారు. కుష్టు రోగుల కోసం శ్రీ ఆరోగ్య కేంద్రం గడిచిన 50ఏళ్ళలో చేసిన కృషిని ఆయన కొనియాడారు.ఈకేంద్రానికి వచ్చే రోడ్డు, డ్రైన్ పుష్కరాలనాటికి పూర్తిచేస్తామన్నారు. పరమేష్ బయోటెక్ ప్రైవేటు లిమిటెడ్ ఎండి ఆనంద స్వరూప్ అడవాని మాట్లాడుతూ . ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత మేరకు సేవలు అందించాలన్నారు. ఆర్ కె జైన్ మాట్లాడుతూ, సేవామార్గంతో ఈ కేంద్రం ఏర్పాటైందని, అప్పటి కలెక్టర్ యుబి రాఘవేంద్రరావు ఈ స్థలాన్ని ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. టిడిపి వైద్య విభాగం నాయకుడు డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ హాస్పిటల్ నిర్మాణం చేస్తున్నందున వైద్య పరికరాలు, సేవలు చేయడానికి సిద్ధమన్నారు. డా పిడుగు విజయకుమార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లనుంచి కుష్టురోగులకు ఆపరేషన్లు ఉచితంగా చేస్తున్నామన్నారు. ఆర్ ఎస్ ఎస్ ప్రాంత కార్యకార్ ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ, మంత్రి దుర్గేష్ ప్రతిపాదించినట్లు ప్రభుత్వంతో కల్సి పనిచేయడానికి అభ్యంతరం లేదన్నారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఎంపీ లాడ్స్ రూ 50లక్షలు, రాజ్యసభ సభ్యులు విజయేంద్రప్రసాద్ రూ 50లక్షలతో 20పడకల ఆసుపత్రి నిర్మాణం ప్రారంభమైందని, దీనికి ఆనంద స్వరూప్ రూ 25లక్షలు, కంబాల శ్రీనివాసరావు రూ 10లక్షలు అందిస్తున్నారని తెలిపారు. కంబాల శ్రీనివాసరావు తనవంతుగా లక్ష రూపాయల చెక్కుని ఓలేటి సత్యనారాయణకు అందజేసారు. కేంద్రం కార్యదర్శి కెవి సుబ్రహ్మణ్యం నివేదిక సమర్పిస్తూ, స్కిల్ డవలప్ మెంట్ కోసం ఒక సెంటర్ ఏర్పాటుచేయాలని, సామాజిక భవనం నిర్మించాలని , ఔషధ మొక్కలు కూడా పెంచే యోచన ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో డా ఎన్ బి వి తిలక్ , కామిని ప్రసాద్ చౌదరి, ఓలేటి సత్యనారాయణ, మత్సేటి శివ సత్యప్రసాద్, ప్రసాద్,పలువురు ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొన్నారు




# యద్దనపూడి స్ఫూర్తితో వృత్తి విలువలను కాపాడుకోవాలి!



**15 వ వర్ధంతి సభలో వక్తల పిలుపు!**

**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, ఫిబ్రవరి 01:**ఆరు దశాబ్దాలపాటు పత్రికారంగంలో, ప్రజాజీవితంలో కొనసాగిన యద్దనపూడి సూర్యనారాయణ మూర్తి జీవితాన్ని నేటితరం స్ఫూర్తిగా తీసుకోవాలని, మీడియాలో వృత్తి విలువలను, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పలువురు వక్తలు పిలుపు ఇచ్చారు.
సుప్రసిద్ధ పాత్రికేయుడు, సంఘ సేవకుడు కీ.శే. యద్దనపూడి సూర్యనారాయణ మూర్తి 15 వ వర్ధంతి కార్యక్రమం ఎ.పి.యు.డబ్ల్యూ.జే. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది. యద్దనపూడి స్మారక ఉత్తమ జర్నలిస్ట్ పురస్కార ప్రదానం,, సీనియర్ పాత్రికేయుల గౌరవ సత్కార కార్యక్రమం కూడా ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. తాడేపల్లిగూడెం మండలపరిషత్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి ఎ.పి.యు.డబ్ల్యు.జే. జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్ అధ్యక్షత వహించారు. గజపతి వరప్రసాద్ మాట్లాడుతూ దివంగత యద్దనపూడి గారి పేరిట ప్రతి ఏటా క్రమం తప్పకుండా గత పదిహేను సంవత్సరాలుగా యద్దనపూడి కుటుంబ సహకారంతో అవార్డులు, సత్కారాలు కొనసాగిస్తున్నామని అన్నారు.
ముఖ్య అతిథిగా హాజరైన ఎ.పి.యు.డబ్ల్యూ.జే. రాష్ట్ర ఉపాధ్యక్షుడు , విశాలాంధ్ర దినపత్రిక స్టేట్ బ్యూరో చీఫ్ చావా రవి మాట్లాడుతూ నిన్నటి తరం పాత్రికేయులు ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి, ప్రజల గొంతుకగా నిబద్ధతతో పనిచేశారని, వారి కృషిని నేటితరం పాత్రికేయులు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. పదిహేనేళ్ల క్రితం కన్నుమూసిన పాత్రికేయుడు యద్దనపూడి సూర్యనారాయణ మూర్తిని తాడేపల్లిగూడెం పౌరసమాజం గుర్తుంచుకోవడాన్ని బట్టి ఆయన ప్రజాజీవితంపై వేసిన ప్రభావం బలమైనదన్న విషయం అర్థం అవుతుందని అన్నారు. యద్దనపూడి సూర్యనారాయణ మూర్తి తన జీవితకాలంలో చేసిన కృషి ఆదర్శప్రాయమైనదని, నేటితరం పాత్రికేయులు వీలైనంత మేరకు వారి ఆదర్శాలను అనుసరించాలని కోరారు.
మీడియా ప్రజలకు జవాబుదారిగా పనిచేయాలని కోరారు.
ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం పట్టణ చరిత్ర నిర్మాతల్లో యద్దనపూడి ఒకరని, పత్రికా విలేకరిగా, సంఘ సేవకునిగా ఆయన ఈ ప్రాంతానికి చేసిన సేవలు మరపురానివని అన్నారు. వారు పాటించిన వృత్తి విలువలను, ఆచరించిన ఆదర్శాలను గుర్తు చేయడం, నేటి తరం పాత్రికేయులకు యద్దనపూడి స్ఫూర్తిని అందించడం లక్ష్యంగా వారి కుటుంబ సభ్యుల అభ్యర్ధన మేరకు జిల్లా స్థాయిలో ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు ఏర్పాటు చేశామన్నారు. వచ్చిన ఎంట్రీలనుండి ఎంపిక చేసిన విలేఖరికి పురస్కారం అందచేస్తున్నామని , అలాగే జిల్లాలో చిరకాలంగా సేవలు అందిస్తున్న సీనియర్ పాత్రికేయులను గుర్తించి సత్కరిస్తున్నామని తెలిపారు. యద్దనపూడిని స్మరించుకోవడం అంటే చరిత్రను గుర్తు చేసుకోవడమే అన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ప్రధాన కార్యదర్శి రవి అగర్వాల్ మాట్లాడుతూ పట్టణంలో రైల్వే , బస్సు, టెలికాం, విద్యుత్, రంగాల్లో సేవలు వృద్ధి చేయడంలో, సేవల నాణ్యతను మెరుగుపరచడంలో యద్దనపూడి సూర్యనారాయణ మూర్తి చేసిన ప్రత్యేక కృషి ప్రశంసనీయమని అన్నారు. ప్రభుత్వ శాఖల సేవాలోపాల నివారణకు ఆయన పూనుకుని పోరాడి సాధించేవారని గుర్తు చేశారు. పట్టణంలో వ్యాపారుల సమస్యలను పరిష్కరించేందుకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ చేసిన కృషిలో పాత్రికేయుల పాత్ర ప్రముఖంగా ఉందని కొనియాడారు. పీఎంపీ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి వీ.బీ.టి. రాజు మాట్లాడుతూ పత్రికారంగంలో విలువలు, నిబద్ధత పాటించిన యద్దనపూడి ఒక ఆదర్శ
పాత్రికేయుడని అన్నారు. పెద్ద పెద్ద రాజకీయ నాయకులు సైతం స్థానికంగా ప్రసంగించేముందు సభలో యద్దనపూడి ఉన్నదీ లేనిదీ చూసుకునీ, ఆయన ఉంటే జాగ్రత్తగా మాట్లాడేవారని గుర్తు చేశారు. త్యాగరాజగానసభ అధ్యక్షుడు గరికపాటి బాపయ్య శర్మ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం పట్టణానికి ఎందరో సుప్రసిద్ధ సంగీత విద్వాంసులను తీసుకువచ్చిన యద్దనపూడి పట్టణానికి సాంస్కృతిక సంపదను చేకూర్చి విలువను పెంచారని అన్నారు. వృత్తిలో సమయపాలనకు ఆయన ప్రాముఖ్యం ఇచ్చారన్నారు.
జనతా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎల్.ఎస్.వి. నాగేశ్వరరావు మాట్లాడుతూ యద్దనపూడి నీతీ నిజాయితీ కలిగిన పాత్రికేయుడనీ, పట్టణంలో వివిధ సంస్థల కార్యకలాపాలకు సలహాలు, సూచనలు ఇచ్చి తోడ్పడే వారని గుర్తు చేశారు.
ఎంపిడివో చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను విద్యార్థిగా ఉన్న కాలంనుండి యద్దనపూడి సూర్యనారాయణ మూర్తి గారితో పరిచయం ఉందని, అప్పట్లో ఆయన గ్రామీణ ప్రాంతాల సమస్యలను కూడా వెలుగులోకి తెచ్చేవారని గుర్తు చేశారు. సమస్యలను కూలంకషంగా అర్థం చేసుకుని అన్ని కోణాలను స్పృశిస్తూ వార్తలు రాసేవారని అన్నారు.
సభకు అధ్యక్షత వహించిన ఏ.పీ.యూ. డబ్ల్యూ.జే. జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి మురళీకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కోలాటి మోషేబాబు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలడుగు సతీష్ , ప్రెస్ క్లబ్ పూర్వ కార్యదర్శులు మైలవరపు రవికిరణ్, యద్దనపూడి సుబ్బారావు, సీనియర్ పాత్రికేయుడు ఆకుల ప్రసాద్, తదితరులు మాట్లాడారు.
అనంతరం 2025 సంవత్సరానికి గాను యద్దనపూడి సూర్యనారాయణ మూర్తి స్మారక ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు ను చింతలపూడి ఆంధ్రప్రభ విలేఖరి ఎస్. కె. అజాద్ బాబు కు అతిధుల చేతులమీదుగా అందచేశారు. అవార్డు పారితోషికంగా 5116 రూపాయలు, జ్ఞాపిక, నూతన వస్త్రాలు, శాలువా అందచేశారు.
సీనియర్ పాత్రికేయుల గౌరవ సత్కారం లో భాగంగా ఏలూరు కు చెందిన గోపికృష్ణ దినపత్రిక సంపాదకులు ద్రోణంరాజు వెంకటరమణ, ఆకివీడుకు చెందిన సాక్షి విలేఖరి బి.రామ కోటేశ్వరరావు, తాళ్లపూడి కి చెందిన విశాలాంధ్ర విలేఖరి అప్పన రాజా ను అతిథులు సత్కరించారు.
యద్దనపూడి సూర్యనారాయణ మూర్తి కుమార్తె యద్దనపూడి పద్మావతి తాను చదువుకున్న ప్రభుత్వ బాలికల పాఠశాలలో పదో తరగతి టాపర్ కు అందచేస్తున్న పురస్కారంలో భాగంగా ఈ ఏడాది టాపర్ కుమారి ఎన్.పవిత్ర కు 5116 రూపాయల పారితోషికం, నూతన వస్త్రాలు, శాలువా, జ్ఞాపిక తో సత్కరించారు.
తౌలుత తాలుకా ఆఫీసు కూడలిలో ఉన్న యద్దనపూడి సూర్యనారాయణ మూర్తి విగ్రహానికి ముఖ్య అతిథి చావా రవి, పాత్రికేయులు, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
కార్యక్రమంలో సిటీ కేబుల్ మేనేజర్ వై.ఎన్.వి. రమేష్, సీనియర్ పాత్రికేయులు షేక్ ఖాదర్ మొహిద్దిన్, చిట్యాల రాంబాబు, తేతలి గంగాధరరెడ్డి, ఎ.వి.రామరాజు, ఆలమంద నరసింహరావు , కే. ఆశీర్వాదరావు, కుదుళ్ళ నారాయణ రావు, గారపాటి ప్రసాద్, కళింగ లక్ష్మణరావు , ఏం.యేసు,బూర్గుల భాను శ్రీనివాస్ , ఎస్. రాంబాబు, బాసంశెట్టి బాలాజీ, శ్రీనివాస్, , తదితరులు పాల్గొన్నారు.

# పవన్ సహకారంతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే బొలిశెట్టి





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 01.**
నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని పూర్తిస్థాయి మౌలిక వసతులతో అభివృద్ధి చేస్తామని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తామని రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలం దర్శిపర్రు గ్రామంలో నిర్మించిన బీటీ రోడ్డు , సిసి రోడ్డు ను ఆదివారం ఆయన ప్రారంభించారు. దర్శిపరు గ్రామం నుంచి జువ్వలపాలెం, ఐదు గుళ్ళ సెంటర్ వరకు 54 లక్షల రూపాయల వ్యయంతో ఈ రోడ్డును నిర్మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019 లో తాను ఓటమి చెందినప్పటికీ దర్శిపర్రు గ్రామ ప్రజలు ఆదరించారని,వారి రుణం తీసుకుంటానని అన్నారు. దర్శిపర్రు మెయిన్ రోడ్డు కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. పెంటపాడు మండలం లో చాలా రోడ్లు మరమ్మతులు చేయవలసి ఉందని,ఈ ఏడాది గ్రామాల మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని తెలియజేశారు. గ్రామాల నుంచి పట్టణానికి వెళ్లాలంటే గత ఐదేళ్లు ప్రజలు నరకం చూశారని గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. గతంలో తన పాదయాత్ర చేసిన సమయంలో అనేక సమస్యలు గుర్తించానని వాటన్నిటిని పరిష్కరిస్తానని తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా ఉండటంవల్ల గ్రామాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసే అవకాశం వచ్చిందని, అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.ప్రతి గ్రామం నుంచి పట్టణానికి వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రోడ్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శిపర్రు గ్రామ సర్పంచ్ కోలా శేషవేణి, ఉప సర్పంచ్ మార్కండేయులు, దర్శి పర్రు సొసైటీ చైర్మన్ పాలూరి భూపాల్, పెంటపాడు మండల టిడిపి అధ్యక్షుడు కిలపర్తి వెంకటరావు, పెంటపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పుల్లా బాబీ, జనసేన నాయకులు కోడె కాళి, పాలూరి వెంకటేశ్వరరావు, కట్టు బోయిన కృష్ణ ప్రసాద్, దంగేటి నాగు, మట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైసిపి అరాచక రాజకీయాలకు ఆధ్యుడు జగనే

## రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విమర్శ



**పెన్.పవర్.ఫిబ్రవరి. 1**రాష్ట్రంలో వైసిపి నేతల బూతు పురాణాలకు , శిష్యుల అరాచకాలకు ఆద్యుడు ఆరాధ్యుడు జగన్ మోహన్ రెడ్డి ని అతను వల్ల రాష్ట్రం లో శాంతిభద్రత సమస్యలు తలెత్తుతు న్నాయని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విమర్శించారు.

స్థానిక స్వగృహంలో ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ,

తిరుపతి లడ్డు కల్తీ వ్యవహారం లో రూ .250 కోట్ల రూపాయలు నష్టం కలగడమే కాక, హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతీశాయిన్నారు. క్రైస్తవ్యాన్ని నమ్మిన వ్యక్తి జగన్ హిందూయిజంపై అవగాహనలేదని తిరుమలను అడ్డం పెట్టుకొని భ్రష్టు పట్టిస్తున్నాడని,

విమర్శించారు. తిరుమల లడ్డు కల్తీ కుంభకోణంపై సిబిఐ సిట్ సమగ్ర నివేదిక ఇచ్చిందని, ప్రజల్లో వైసీపీ నేతల బాగోతం , దోపిడి స్పష్టంగా తెలియడంతో ఆనిందల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి జగన్ శిష్యులు రంగంలోకి దిగారన్నారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రి చేసిన, 40 సంవత్సరాల పార్టీని నడుపుతున్న చంద్రబాబు నాయుడును వయసును , హోదాను గుర్తించకుండా మాజీ మంత్రి అన్న సంగతిని మర్చిపోయి అంబటి రాంబాబు ఆంబోతు లాగా బూతు లతో రెచ్చిపోవడం వెనక జగన్ హస్తం ఉందన్నారు. జగన్ లాంటి వ్యక్తి రాష్ట్రానికి అరిష్టమని,ప్రజా సమస్యల మీద పోరాటం చేయడం చేత కాదని, ఏ మొఖం పెట్టుకొని పాదయాత్ర చేస్తానని బయలుదేరుతున్నాడని మండిపడ్డారు.

సొంత బాబాయ్ నీ హత్య చేయించి దాన్ని చంద్రబాబుపై నెపం మోపాలని చూశారని, 13 సంవత్సరాలుగా బెయిల్ పై ఉన్న జగన్ బెయిల్ రద్దు చేయాలన్నారు. అధికారంలో ఉన్న తాము రప రపా అంటే వైసిపి నాయకులు ఎక్కడ ఉంటారో గుర్తుంచుకోవాలన్నారు. ఈ నెపాన్ని తమ పార్టీకి అంట కట్టేందుకు జగన్ అంబటి ని హత్య చేసినా చేయొచ్చునని అనుమానం వ్యక్తం చేశారు.

భార్యని తీసుకుని ఎపుడైనా జగన్ తిరుపతి వెళ్ళాలవా, విజయవాడ వెళ్ళావా, నీ మతం వేరు, తమ పార్టీ అన్నీ మతాలను గౌరవిస్తదన్నారు.

వైసీపీ నేతలు నోటికి వచ్చినట్లు మాట్లాడితే వీపు బద్దలవుతుందని, ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలన్నారు. ఇదే విధానం కొనసాగితే జగన్ బెంగళూరు ప్యాలస్ కే పరిమితమవుతావన్నారు.బాబాయ్ హత్య కేసును వెంటనే తేల్చాలని, కోడి కత్తి కేసులో బాధితుడైతే జగన్ వాంగ్మూలం ఎందుకు ఇవ్వడం లేదని గోరంట్ల ప్రశ్నించారు.

తెలుగు దేశం నాయకులంతా 35 మంది కాపు నాయకులు కాదా.అంబటి ఒక్కడే కాపు నాయకుడు కాదన్నారు.

లడ్డు కల్తీలో వాళ్ళంతట వాళ్లే క్లీన్ చీట్ ఇచ్చుకుంటున్నారు.. 240 కోట్లు దోపిడి చేశారని, పాలే లేవు..నెయ్యి ఎలా వచ్చిందో వైసిపి నేతలు చెప్పాలన్నారు.

నోరు అదుపులో లేకపోతే ప్రజలు గుణపాఠం చెప్తారనీ, రాష్ట్రంలో రౌడీ రాజ్యాన్ని కొనసాగనివ్వమన్నారు.

ఈ మీడియా సమావేశంలో రూరల్ మండలం తెదేపా అధ్యక్షులు మత్స్యేటి , కడియం మండల తెదేపా కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పందురి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు

# జ్యోతుల నవీన్ ప్రమాణస్వీకారానికి భారీగా తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు.





**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 1:** జ్యోతుల నవీన్ కుమార్ జిల్లా కేంద్రమైన కాకినాడలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా కిర్లంపూడి మండలం నుండి భారీ సంఖ్యలో మోటార్ సైకిళ్లపై ర్యాలీగా తరలి వెళ్లారు. కిర్లంపూడి, వేలంక, చిల్లంగి భూపాలపట్నం,ముక్కొల్లు,శృంగారయునిపాలెం, గోనేడ, బూరుగుపూడి, సోమవరం, కృష్ణవరం పలు గ్రామాల నుండి భారీగా తరలి వెళ్లారు.కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో కిర్లంపూడి టిడిపి యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాధ్, గండే పెద్ద కాశి ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా జ్యోతుల నవీన్ కుమార్ ప్రమాణ స్వీకారానికి వేలంక గ్రామం నుంచి టిడిపి శ్రేణులు 200 మోటార్ సైకిళ్లపై ర్యాలీగా తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో గండే చల్లారావు, బేతాళ వీరబాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఇంటి చెల్లారావు, గండే రామ్ లక్ష్మణ్ మూర్తి, కుంచె కొండలరావు, ఎంపీటీసీ గుత్తుర్తి రమణ, ఉప సర్పంచ్ వీరబాబు, వార్డ్ నెంబర్స్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, కాశీ యూత్ పాల్గొన్నారు.చిల్లంగి ప్రజాభిమాని కాళ్ళ దొంగబాబు కుమారుడు కాళ్ళ వెంకటేష్ ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిళ్లపై ర్యాలీగా తరలి వెళ్లారు.

# నేర రహిత సమాజమే లక్ష్యంగా గ్రామాల్లో పల్లె నిద్ర.

## –జగ్గంపేట సి ఐ, వై.ఆర్. కె శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్సై జి సతీష్.

**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 1:**నేర రహిత సమాజమే లక్ష్యంగా గ్రామాల్లో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట సిఐ వై.ఆర్. కె. శ్రీనివాస్ కిర్లంపూడి ఎస్సై,జి సతీష్ తెలిపారు. కాకినాడ జిల్లా ఎస్పీ,జి బిందుమాధవ్ ఆదేశాల మేరకు శనివారం రాత్రి తమ సిబ్బందితో కలసి కిర్లంపూడి మండలం గోనేడ గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం సామాజిక విశ్వాసాన్ని మెరుగుపరచడానికి, సామాజిక దురాచారాలను అరి కట్టడశీ మొదలైన వాటి కోసం సున్నితమైన గ్రామాల్లో పల్లె నిద్ర“ (గ్రామాలలో రాత్రి బస) అమలు చేయాలని జిల్లాలోని ఎస్ ఐ, సి ఐ లకు కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి బిందు మాధవ్ సూచించడం జరిగిందన్నారు.పల్లె నిద్ర ఈ కార్యక్రమశీ వృత్తిపరంగా, పౌర–స్నేహపూర్వకంగా, వేధింపులు లేకుండా, చట్టబద్ధమైన తనిఖీలను,సరైన రికార్డులను నిర్ధారిస్తూ నిర్వహించడశీ జరుగుతుందన్నారు. గోనేడ గ్రామాన్ని సందర్శించి, రాత్రి వేళల్లో పోలీసుల ఉనికిని తెలిసేలా చేయడం జరిగిందన్నారు.సర్పంచ్/పెద్దలతో సమావేశం నిర్వహించి, మహిళలు, పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, గొడవలు, వేధింపులు, దొంగతనాలు, డ్రగ్స్ మరియు ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలు వంటి ప్రస్తుత సమస్యలపై అభిప్రాయాలను సేకరించడం జరిగిందన్నారు.లైంగిక నేరాలు, ఈవ్ టీజింగ్, వేధించడం, గృహ హింస,ఆన్‌లైన్ దుర్వినియోగం/సైబర్ వేధింపుల నివారణతో సహా మహిళలు,పిల్లల భద్రతపై క్రమబద్ధమైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు స్థానిక పెద్దలతో సమన్వయం చేసుకొని, బాల్య వివాహాలను నిరోధించడానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఎటువంటి ఆలస్యం లేకుండా జరగబోయే బాల్య వివాహాలను ధృవీకరించి, నిరోధించడం కోసం కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు.చట్ట విరుద్ధ కార్యకలాపాలను నిరోధించడం కోసం నిఘా పెట్రోలింగ్ చేయడం జరిగిందన్నారు.గంజాయి వినియోగం, దాని హానికరమైన పరిణామాలు, చట్టపరమైన శిక్షల పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జయరాం, జాన్, సురేష్, అనిల్,కరీం, ప్రసాద్ గ్రామ పెద్దలు నీలం శ్రీను, రాజు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రావులపాలెం గర్ల్స్ హైస్కూల్ పూర్వపు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం




**రావులపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 1:**రావులపాలెం గర్ల్స్ హైస్కూల్‌లో అది వారం 1996 నుంచి 2003 సంవత్సరాల మధ్య పనిచేసిన ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. అప్పటి స్కూల్ అసిస్టెంట్, ప్రస్తుతం ప్రధానోపాధ్యాయులుగా ఉన్న భోగి జ్ఞానేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సుమారు 25 మంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.ఈ సమావేశానికి అప్పటి విద్యా కమిటీ చైర్మన్, ప్రస్తుత జూనియర్ కాలేజీడిగ్రీ కాలేజీల సంయుక్త చైర్మన్, రావులపాలెం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోతంశెట్టి కనకిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అప్పటి ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించారని, వారితో ఉన్న అనుబంధం మరువలేనిదని అన్నారు. ఆ స్ఫూర్తిని ప్రస్తుత ఉపాధ్యాయులు కొనసాగించాలని సూచించారు. అలాగే, 1996లో ఇదే పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్)గా చేరిన జ్ఞానేశ్వరి అదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ దశకు చేరుకోవడం ఎంతో ఆనందకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అప్పటి చైర్మన్ పోతంశెట్టి కనకిరెడ్డి, ప్రస్తుత చైర్మన్ కోట సోమేశ్వరరావు, పూర్వపు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

అప్పటి ప్రధానోపాధ్యాయులు ఏ.ఎల్. నారాయణ మాట్లాడుతూ, ఈ 25 మంది ఉపాధ్యాయులు తనతో కలిసి పనిచేయడం గర్వకారణమని, ఇలాంటి ఆత్మీయ సమావేశం తన సర్వీసులో మరపురానిదని తెలిపారు.ప్రస్తుత చైర్మన్ సోమేశ్వరరావు మాట్లాడుతూ, అప్పట్లో పనిచేసిన ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, వారి సేవలు ప్రస్తుత ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు.కార్యక్రమానికి హాజరైన రిటైర్డ్ మరియు ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ ప్రధానోపాధ్యాయులు భోగి జ్ఞానేశ్వరి కృతజ్ఞతలు తెలియజేశారు.

# భక్తిశ్రద్ధలతో జనార్ధన స్వామి చక్రస్నానాలు



**తరలివచ్చిన భక్తజనం**

**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 01**;ఆలమూరులో నవ జనార్ధన స్వామి కళ్యాణోత్సవాలలో భాగంగా ఆదివారం నాలుగో రోజు స్వామివారికి చక్రస్నానాలు ఘనంగా నిర్వహించారు.ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు,ఆలయ ఈవో నరేంద్ర కుమార్ ల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఆలయం నుంచి స్వామివారిని మేళతాళాలతో ఊరేగింపుగా గోదావరి వద్ద ఉన్న కాలువకు తరలి వెళ్లారు. ఆలయ అర్చకులు అంగర భగవాన్ ఆచార్యులు ఖండవల్లి ప్రభాకరాచార్యులు పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారికి కాలువలో చక్ర స్నానం నిర్వహించి అనంతరం భక్తులు చక్రస్నానాలు చేశారు. భక్తులు గోవింద నామస్మరణతో స్వామివారిని ఊరేగింపుగా ఆలయానికి పల్లకిలో తీసుకొచ్చారు. ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి భక్తి గీతాలు ఆలపించారు. ఆలయంలో తెల్లవారుజామున స్వామివారికి విశేష అర్చనలు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పేద గిరిజనులకు దుస్తులుపంపిణీ

- వైరాకు సంబంధించిన సన్,రైజ్ అభ్యుదయ సేవాసమితి
- ఎంపిపి కారం లక్ష్మి,ద్వారా పేద గిరిజనులకు దుస్తులు పంపిణీ




**వి.ఆర్.పురం పెన్.పవర్.ఫిబ్రవరి.1:**నిరుపేద గిరిజనులకు సహాయం చేయటంలోనే మనస్సుకు నిజమైన సంతృప్తి లభిస్తుందని,ఎంపిపి కారం లక్ష్మి,అన్నారు.మండలంలోని రామవరం గ్రామ పంచాయి తీ పరిధిలో ని సోడ్,మ్,పాడు గ్రామంలోఆదివారం తెలంగాణ రాష్ట్రం ఖమ్మంజిల్లా,వైరా పట్టణానికి చెందిన సన్,రై జ్ అభ్యుద య సేవా సమితి వారు,ఆద్వర్యంలో ఎంపిపి లక్ష్మి,ద్వారా గిరిజనులకు దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి మాట్లాడుతూ సుమారు 200 కిమీ దూరం లోని వైరాపట్టణం నుండి,పేద గిరిజనులకు దుస్తులుపంపిణీ చేయటానికి ముంపుమండలాలైన మారుమూల గిరిజన గ్రామానికి రావటం అభినంద నీయమన్నారు.సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి సభ్యుల ఆలోచనను ఆమె అభినందించారు.అభివృద్ధికి ఆమడ దూరంలో కనీసం రహదారి సౌక ర్యంలేని మారు మూల గ్రామాల్లోని నిరుపేద గిరిజనులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తే,సహాయం చేసిన వారిని జీవితాంతం గుర్తించుకుంటారన్నారు.తమ సంపదలో నుండి కొంత పేదప్రజలకు ఏదో ఒక రూపంలో సహాయం అందించాలని భావించేవారు,నిరుపేదలను ఎంచుకొని సహాయం చేయా లని,ఆమె సూచించారు. అటువంటి వారికి సహాయం చే యటం ద్వారాతాము చేసిన సహాయానికి మనస్సుకు తృప్తి లభిస్తుందన్నారు.ఈ కార్యక్ర మంలో సన్ రైజ్ అభ్యు దయ సేవాసమితి అధ్యక్షులు మాలవీదాస్,తల్లాడ ఎం. పి.ఒ.ఏనుగు సురేష్ బాబు,ఆ సంస్థ ప్రతినిధి,బిజెపి ఖ మ్మంజిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు, ప్రతినిధి శోభన్ బాబు,వి.ఆర్. పురం శ్రీరామగిరి సర్పంచ్, సిపిఎం పోలవరం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు పులి సంతోష్,కుమార్,వి.ఆర్.పురం మాజీ కో.అప్షన్ సభ్యులు ఎస్.కె.ఇబ్రహీం,సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సోయం చిన్నబాబు,ఆపార్టీ మండల కమిటి సభ్యులు కారం సుంద రయ్య,సీనియర్ నాయకులు కుంజానాగిరెడ్డి,స్థానిక నా యకులు గొర్రెరాజు,కుంజా సుదీర్,తదితరులు పాల్గొన్నా రు.

# ఆదిత్య“ఫోరెన్సిక్స్” మ్యాగజైన్ మూడో సంచిక ఆవిష్కరణ




**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి, 1**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఫోరెన్సిక్ సైన్స్ మ్యాగజైన్ “ఫోరెన్సిక్స్” (మూడో సంచిక 3) ను కాకినాడ జిల్లా ఎస్పీ జి. బింధు మాధవ్, ఐపీఎస్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్, విలాస్ అనిల్ చవాన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డా. విలాస్ అనిల్ చవాన్, మ్యాగజైన్ ఉద్దేశ్యం, మరియు ఈ మ్యాగజైన్ విద్యార్థులు, పరిశోధకులు మరియు సామాన్య ప్రజలకు అవగాహన కల్పించే విధంగా రూపొందించబడిందని మరియు ఎలా ఉపయోగపడుతుందో వివరించారు.

# పిఠాపురం కుక్కుటేశ్వర ఆలయంలో సినీ గీత రచయిత అనంత శ్రీరామ్‌కు డాక్టర్ అడ్డాల ఘన సత్కారం



**కాకినాడ/పిఠాపురం పెన్ పవర్, ఫిబ్రవరి 1:**ప్రముఖ సినీ గీత రచయిత అనంత శ్రీరామ్ కాకినాడకు విచ్చేసిన సందర్భంగా డా.అడ్డాల సత్యనారాయణ ఆధ్వర్యంలో పిఠాపురంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కుక్కుటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆయనకు ఘన సత్కారం చేశారు.ఈ సందర్భంగా డా. అడ్డాల మాట్లాడుతూ, “గోదావరి జిల్లాకు చెందిన అనంత శ్రీరామ్ సినీ పరిశ్రమలో అడుగుపెట్టి అద్భుతంగా రాణిస్తూ దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించడం మనందరికీగర్వకారణం” అని అన్నారు.ఇంజనీరింగ్ చదువుతున్న సమయంలో పాటలపై ఉన్న మక్కువతో ఆ రంగంలోనే కొనసాగాలని నిర్ణయించుకొని,తొలిసారి ‘కాదంటే ఔననిలే’ చిత్రంలో లభించిన అవకాశంతో సినీ ప్రయాణం ప్రారంభించారని గుర్తుచేశారు.‘ఏ మాయ చేశావె’, ‘కుర్రాడు’, ‘ఓయ్’, ‘కొత్త బంగారు లోకం’, ‘నాన్న’ వంటి చిత్రాలకు పాటలు రాయడంతో పాటు, ‘ఏటో వెళ్లిపోయింది మనసు’ సినిమాకు ఉత్తమ గీత రచయితగా నంది అవార్డు, ఫిల్మ్‌ఫేర్ పురస్కారాలు అందుకున్నారని తెలిపారు. ఇప్పటివరకు 195 చిత్రాలకు పైగా, 550కు మించిన పాటలు రచించారని, ‘అందరివాడు’ సినిమాతో ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. సిరివెన్నల సీతారామశాస్త్రి పాటలంటే తనకు ఎంతో అభిమానమని శ్రీరామ్ తరచూ చెప్పేవారని అన్నారు. 2017లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళారత్న పురస్కారం ప్రదానం చేసిందని వివరించారు.అనంత శ్రీరామ్ తన సినీ కెరీర్‌లో 1000కు పైగా తెలుగు సినిమా పాటలు రచించారని, గీత రచయితగా నంది అవార్డు, రెండు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు, రెండు సైమా అవార్డులు సాధించిన ఘనత కలిగినవారని డా. అడ్డాల తెలిపారు.ఈ కార్యక్రమంలో కొర్లపాటి శ్రీకాంత్, కళ్యాణ్, పిఠాపురం శ్రీ కుక్కుటేశ్వర స్వామి ఆలయ సిబ్బంది, పురోహితులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# హైదరాబాద్ కు, ఎన్నారైలకు గుడ్ న్యూస్ చెప్పిన నిర్మలమ్మ!

ఈ క్రమంలో ఇది పెట్టుబడి పరిమితులను నిర్దేశిస్తుంది. ఇందులో భాగంగా... సాధారణంగా వ్యక్తికి 5%, కంపెనీకి 10% అన్ని లావాదేవీల నియంత్రణ నియమాలను పాటిస్తున్నాయని నిర్ధారిస్తుంది.

2026-27 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ను నేడు (ఫిబ్రవరి 1 - 2026) కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశపెట్టింది. ఈ మేరకు ఉదయం 11 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బడ్జెట్ ను లోక్ సభకు సమర్పించారు. ఈ సందర్భంగా రికార్డ్ స్థాయిలో వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మాలా సీతారామన్.. తన ప్రసంగంలో పలు కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కు ఎన్నారైలకు పలు శుభవార్తలు చెప్పారు.అవును... తాజా బడ్జెట్ లో ఎన్నారైలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గుడ్ న్యూస్ చెప్పారు. ఇందులో భాగంగా.. విదేశాల్లో ఉంటున్న భారతీయులు ఇప్పుడు పోర్ట్ ఫోలియో ఇన్వెస్ట్ మెంట్ స్కీమ్ (పీ.ఐ.ఎస్) ద్వారా భారతీయ స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టవచ్చని తెలిపారు. ఈ పోర్ట్ ఫోలియో ఇన్వెస్ట్ మెంట్ స్కీమ్.. ప్రవాస భారతీయులు, విదేశీ పెట్టుబడిదారులు ఆర్బీఐ ఆమోదించిన ప్రత్యేక బ్యాంక్ అకౌంట్ ద్వారా భారతీయ స్టాక్ లను కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి అనుమతిస్తుంది! ఈ క్రమంలో ఇది పెట్టుబడి పరిమితులను నిర్దేశిస్తుంది. ఇందులో భాగంగా... సాధారణంగా వ్యక్తికి 5%, కంపెనీకి 10% అన్ని లావాదేవీల నియంత్రణ నియమాలను పాటిస్తున్నాయని నిర్ధారిస్తుంది. కాగా... కరెన్సీ బలహీనత, పన్ను అనంతర రాబడి తగ్గడంతో పాటు.. విదేశాల్లో సురక్షితమైన రాబడి కారణంగా విదేశీ పెట్టుబడిదారులు 2025లో రూ.19 బిలియన్లు ఉపసంహరించుకున్నారని ఘణాంకాలు చెబుతున్నాయి! ఈ నేపథ్యంలో.. ఆర్థిక మంత్రి నుంచి ఈ కీలక ప్రకటన వెలువడింది. ఈ తాజా నిర్ణయం ప్రకారం... భారతదేశం వెలుపల నివసించే వ్యక్తుల (పీ.ఆర్.ఓ.ఐ)వ్యక్తిగత పెట్టుబడి పరిమితిని 5 నుంచి 10శాతానికి పెంచాలని.. అన్ని వ్యక్తిగత పీ.ఆర్.ఓ.ఐ.లకు మొత్తం పెట్టుబడి పరిమితి ప్రస్తుతం ఉన్న 10% నుంచి 24%కి పెంచాలని ప్రతిపాదించబడింది. దీంతో.. ఈ సంస్కరణ.. అటు పెట్టుబడిదారులకు, ఇటు కంపెనీలకు ప్రయోజనం చేకూరుస్తుందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**హైదరాబాద్ కు 'హైస్పీడ్' గుడ్ న్యూస్!:**

ఇదే సమయంలో ఏడు నగరాల మధ్య హైస్పీడ్ రైలు కారిడార్లకు



సంబంధించిన కీలక ప్రకటన వార్షిక బడ్జెట్ లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేశారు. ఇందులో భాగంగా... పూణె - హైదరాబాద్.. హైదరాబాద్ - బెంగలూరు.. హైదరాబాద్ - చెన్నై తో పాటు ముంబై - పూణె.. ఢిల్లీ - వారణాసి.. వారణాసి - సిలిగుడి.. చెన్నై - బెంగళూరు మధ్య కారిడార్లను ప్రకటించారు. ఇదే సమయంలో.. మౌలిక సదుపాయాల కల్పనకు గత ఏడాది రూ.11.2 లక్షల కోట్లు కేటాయించగా.. తాజా బడ్జెట్ లో రూ.12.2 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# అమెరికాలో వైద్యం.. సామాన్యుడికి అందని 'ఖరీదైన' ద్రాక్ష!



అమెరికా కల అంటే ఒకప్పుడు సుఖమయ జీవనం, ఆర్థిక భద్రత. కానీ నేడు ఆ కల సామాన్యుడికి చేదు నిజంగా మారుతోంది. పెరిగిన అద్దెలు, ఆకాశాన్నంటుతున్న నిత్యావసర ధరల కంటే కూడా సగటు అమెరికన్ కుటుంబానికి ఇప్పుడు హెల్త్‌కేర్ బిల్లులే కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

**సబ్సిడీల తొలగింపు: ఒక ఆర్థిక పిడుగు**

అఫోర్డబుల్ కేర్ యాక్ట్ (ఏసీఏ) కింద లభించిన అదనపు సబ్సిడీలు జనవరి 1తో ముగియడం అమెరికా ఆరోగ్య రంగంలో ఒక నిశ్శబ్ద విస్ఫోటనాన్ని సృష్టించింది. గత కొన్నేళ్లుగా మధ్యతరగతి, తక్కువ ఆదాయ వర్గాలకు రక్షణ కవచంగా ఉన్న ఈ ట్యాక్స్ క్రెడిట్లు కనుమరుగు కావడంతో ఇన్సూరెన్స్ ప్రీమియాలు ఒక్కసారిగా భారమయ్యాయి. సర్వేలు చెబుతున్నట్లుగా 73 లక్షల మంది బీమా కవరేజ్ కోల్పోయే ప్రమాదం ఉందంటే అది కేవలం ఒక గణాంకం కాదు.. లక్షలాది మంది ప్రాణాలకు పొంచి ఉన్న ముప్పు.

**రోగం కంటే ఖర్చే భయంకరమా?**

వైద్యం అనేది ప్రాథమిక హక్కుగా ఉండాలి. కానీ అమెరికాలో అది అత్యంత ఖరీదైన 'లగ్జరీ'గా మారుతోంది. ఖర్చుకు భయపడి డాక్టర్‌ను సంప్రదించకపోవడం.. మందులు మానేయడం వంటి చర్యలు ప్రజారోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయి. చిన్నప్పుడే నయం చేయాల్సిన సమస్యను ఆర్థిక భారంతో వాయిదా వేస్తే భవిష్యత్తులో అది ప్రాణాంతక వ్యాధిగా మారి దేశం మీద మరింత ఆర్థిక భారాన్ని మోపుతుంది.

**విధానపరమైన మార్పు అత్యవసరం**

కేవలం సబ్సిడీలు పెంచడం మాత్రమే దీనికి శాశ్వత పరిష్కారం కాదు. ఔషధాల ధరలను నియంత్రించడం, ఇన్సూరెన్స్ కంపెనీల గుత్తాధిపత్యాన్ని తగ్గించడం.. పారదర్శకమైన వైద్య ఖర్చుల విధానాన్ని తీసుకురావాల్సిన బాధ్యత పాలకుల మీద ఉంది. 2026 నాటికి పరిస్థితి మరింత దిగజారుతుందన్న నిపుణుల హెచ్చరికలను గమనిస్తే తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టకుంటే అమెరికా ఆరోగ్య వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉంది. ఆర్థిక బలం ఉన్న దేశం కంటే ఆరోగ్యవంతమైన పౌరులు ఉన్న దేశమే నిజమైన సంపన్న దేశం. తన పౌరులకు కనీస వైద్యం కూడా అందించలేని స్థితిలోకి అమెరికా వెళ్లకుండా ఉండాలంటే హెల్త్‌కేర్‌ను కేవలం ఒక వ్యాపారంగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలి.

# 40% జీఎస్టీ.. ఏ సిగరెట్ రేటులో ఎంత పెరుగుదలంటే..!

ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్ లో పొగాకు ఉత్పత్తులు వాడేవారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. ఇందులో భాగంగా సుమారు 27.5 కోట్లకు పైగా వినియోగదారులు ఉన్నట్లు చెబుతారు. దీంతో.. ప్రపంచవ్యాప్తంగా భారత్ లో పొగాకు పరిశ్రమ అతిపెద్ద పరిశ్రమలలో ఒకటిగా ఉంది. ఈ సమయంలో గత ఏడాది సెప్టెంబర్ లో న్యూఢిల్లీలో జరిగిన 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ఓ ఆసక్తికర నిర్ణయం తీసుకుంది! దీంతో... నేటి నుంచి పొగాకు ఉత్పత్తులపై జీఎస్టీ 40% అయ్యింది!

అవును... పొగాకు ఉత్పత్తులపై కేంద్రం విధించిన 40% జీఎస్టీ నేటి (ఫిబ్రవరి 1 - 2026) నుంచి అమల్లోకి వచ్చింది. దీనితో పాటు అదనంగా ఎక్సైజ్ డ్యూటీ, జాతీయ విపత్తు కంటిజెంట్ డ్యూటీ (ఎన్.సీ.సీ.డీ) కూడా విధించడంతో సిగరెట్లతో పాటు పాన్ మసాలా, గుట్కా మొదలైన పొగాకు ఉత్పత్తుల ధరలు భారీగా పెరిగాయి. వాస్తవానికి ఇప్పటికే పొగాకు సంబంధిత ఉత్పత్తుల అమ్మకం ద్వారా చాలా ఆదాయం వస్తుందని అంటారు. ఈ క్రమంలో తాజా నిర్ణయంతో అది మరింతగా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.వాస్తవానికి పొగాకు సంబంధిత ఉత్పత్తులన్నింటిపైనా కనీసం 75% పన్ను భారం విధించాలని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూ.హెచ్.ఓ) సిఫార్సు ఉండగా.. తాజా సుంకాలు అంతకంటే చాలా తక్కువ కావడం గమనార్హం. ఈ క్రమంలోనే సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులపై విధించే పన్ను రేటులను భారత ప్రభుత్వం రెగ్యులర్ గా పెంచుతూనే ఉంటుంది! ఇందులో భాగంగానే 2023 బడ్జెట్ లో ఎన్.సీ.సీ.డీ రేటును 16% పైకి సవరించాలని ప్రతిపాదించింది. ఈ క్రమంలో తాజాగా జీఎస్టీ పెంచింది!

ఈ స్థాయిలో పొగాకు ఉత్పత్తులపై పన్నులను పెంచడాన్ని.. వినియోగాన్ని తగ్గించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంగా చెబుతున్నారు. ఈ సమయంలో పెరగనున్న ధరలు సిగరెట్ సైజుతో పాటు ఫిల్టర్ చేయబడిందా, లేదా అనేదానిపై ఆధారపడి ఉంటాయి. ఈ క్రమంలో ఎక్సైజ్ సుంకం ఇప్పుడు 1,000 సిగరెట్లకు రూ.2,050 నుంచి రూ.8,500 వరకూ ఉంటుందని చెబుతున్నారు. అయితే.. ఇది ఆయా కేటగిరీలను బట్టి ఆధారపడి ఉంటుంది.65 మి.మీ. వరకూ పొడవున్న ఫిల్టర్ లేని సిగరెట్ల ధర ఒక్కోటీ రూ.2.05 వరకూ.. అదే సైజు ఫిల్టర్ సిగరెట్ ధర రూ.2.10.. 65 - 70 మి.మీ. పొడవుండే మీడియం పొడవు సిగరెట్ ధర ఒక్కో దానికీ సుమారు రూ.3.6 నుంచి రూ.4 వరకూ... 70 - 75 మి.మీ. పొడవుండే ప్రీమియం సిగరెట్ (గోల్డ్ ఫ్లేక్ కింగ్, లైట్ కింగ్, క్లాసిక్, నేవీ కట్ మొదలైనవి!) ధర రూ.5.4 వరకూ పెరగనుంది!

# ఎప్ స్టీన్ ఫైల్స్ : కొడుకు కోసం 'ఇజ్రాయెల్ చేతిలో ట్రంప్ కాంప్రమైజ్ ?



ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్ ట్రంప్ వ్యాపార సామ్రాజ్యంపైనే కాకుండా ఆయన అధ్యక్ష పాలనలోనూ అత్యధిక ప్రభావం చూపారని ఈ నివేదికలు చెబుతున్నాయి.

అమెరికా రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్న 'జెఫ్రీ ఎప్స్టీన్ ఫైల్స్' వ్యవహారం ఇప్పుడు భారతీయ వార్తా మాధ్యమాల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన అల్లుడు జారెడ్ కుష్నర్‌లకు సంబంధించి ఎఫ్‌బీఐ నివేదికలో వెల్లడైన అంశాలు సంచలనం రేపుతున్నాయి.అమెరికా న్యాయ శాఖ (డీఓజే) ఇటీవల విడుదల చేసిన 30 లక్షలకు పైగా పేజీల పత్రాలు.. వేల సంఖ్యలో వీడియోలు.. లక్షలాది ఫోటోలలో డొనాల్డ్ ట్రంప్‌కు సంబంధించిన ఆరోపణలు చర్చనీయాంశమయ్యాయి. ఈ పత్రాల ప్రకారం ట్రంప్, ఆయన సన్నిహితులపై ఎఫ్‌బీఐ నివేదికల్లో కొన్ని తీవ్రమైన అంశాలను ప్రస్తావించారు.

**ఇజ్రాయెల్ చేతిలో ట్రంప్ కాంప్రమైజ్: ఎఫ్‌బీఐ**

**నివేదికలో ఏముంది?**

ఎఫ్‌బీఐ రూపొందించిన ఒక నివేదికలో "నమ్మదగిన వ్యక్తి సీక్రెట్ ఏజెంట్ ఇచ్చిన సమాచారం ఆధారంగా డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్ చేతిలో "కాంప్రమైజ్" అయ్యి ప్రలోభాలకు లేదా ఒత్తిళ్లకు లోనయ్యారని అయ్యారని ఆరోపించారు. ట్రంప్ తీసుకున్న కొన్ని నిర్ణయాల వెనుక విదేశీ శక్తుల ప్రభావం ఉందనే కోణంలో ఈ ఆరోపణలు ఉన్నాయి.

**జారెడ్ కుష్నర్ ప్రభావం.. ఆర్థిక లావాదేవీలు**

ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్ ట్రంప్ వ్యాపార సామ్రాజ్యంపైనే కాకుండా ఆయన అధ్యక్ష పాలనలోనూ అత్యధిక ప్రభావం చూపారని ఈ నివేదికలు చెబుతున్నాయి. కుష్నర్ రష్యాకు చెందిన పెట్టుబడుల విషయంలో పెద్ద ఎత్తున లావాదేవీలు జరిపారని, కొన్ని ప్రయోజనాలను వెల్లడించలేదని ఆరోపణలు ఉన్నాయి. రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫామ్ 'కేడర్'లో కుష్నర్ వాటాలపై కూడా అధికారులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఆర్థిక నేరాల్లో దోషిగా తేలిన కుష్నర్ తండ్రికి ట్రంప్ తన అధ్యక్ష హోదాలో క్షమాభిక్ష ప్రసాదించిన విషయాన్ని కూడా ఈ ఫైల్స్ గుర్తు చేస్తున్నాయి.

**ట్రంప్ రియల్ ఎస్టేట్ డీల్స్.. 'రెడ్ ఫ్లాగ్స్'**

బేవర్లీ హిల్స్‌లో ట్రంప్‌కు సంబంధించిన ఒక ఆస్తి లావాదేవీపై ఎఫ్‌బీఐ దృష్టి సారించింది. దాదాపు 41 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసిన ఒక భవనాన్ని కేవలం కొద్ది కాలంలోనే విదేశీ సంబంధాలున్న ఒక షెల్ కంపెనీకి 95 మిలియన్ డాలర్లకు విక్రయించడంపై అధికారులు "రెడ్ ఫ్లాగ్స్" అనుమానాస్పద గుర్తులు ఉన్నాయని పేర్కొన్నారు.

**అలన్ డెర్షోవిట్జ్.. మొసాద్ లింకులు**

ఎప్స్టీన్ తరపు న్యాయవాది అలన్ డెర్షోవిట్జ్‌ను ఇజ్రాయెల్ గూఢచారి సంస్థ మొసాద్ ప్రభావితం చేసిందని, ఆయన తన ప్రతిష్ఠను ఉపయోగించి రాజకీయంగా బలమైన వ్యక్తులను ప్రభావితం చేసేవారని సీహెచ్ఎస్ ఆరోపించింది. ఎప్స్టీన్ కూడా ప్రపంచవ్యాప్తంగా ఉన్న శక్తివంతమైన రాజకీయ వర్గాలను ప్రభావితం చేయడానికి ఒత్తిడి సాధనం గా ఉపయోగపడ్డాడని నివేదిక పేర్కొంది.

**న్యాయ శాఖ.. ట్రంప్ స్పందన**

ఈ పత్రాల్లో ఉన్నవన్నీ నిజాలు కావని కొన్ని అవాస్తవ ఆరోపణలు కూడా ఉండవచ్చని అమెరికా న్యాయ శాఖ స్పష్టం చేసింది. ముఖ్యంగా 2020 ఎన్నికలకు ముందు ట్రంప్‌కు వ్యతిరేకంగా వచ్చిన కొన్ని ఫిర్యాదులు కూడా ఈ పత్రాల్లో ఉన్నాయి. ట్రంప్ దీనిపై వివరణ ఇచ్చాడు. 1990ల కాలంలో ఎప్స్టీన్‌తో సామాజికంగా పరిచయం ఉన్నప్పటికీ ఆయన నేరాల గురించి తనకు తెలియదని.. ఎప్పుడో ఆయనతో సంబంధాలు తెంచుకున్నానని ట్రంప్ గతంలోనే స్పష్టం చేశారు. ఈ కేసులో ఇప్పటివరకు ట్రంప్‌పై ఎటువంటి అధికారిక నేరారోపణలు నమోదు కాలేదు. ఈ తాజా వెల్లడితో అమెరికా ఎన్నికల ముంగిట రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉంది. ఎప్స్టీన్ కేసులో ఇంకా ఎందరో ప్రముఖుల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# క్యాన్సర్ కారణంగా తల్లి, సోదరిని కోల్పోయా...మంత్రి ఆవేదన



ప్రాణాంతకమైన వ్యాధిగా క్యాన్సర్ ని చెబుతారు. దీనికి నివారణ ముఖ్యం. ముందస్తుగా మేలుకుంటే వ్యాధి ముదరకుండా అడ్డుకట్ట వేయవచ్చు. అందుకే క్యాన్సర్ కట్టడికి పకడ్బందీ ప్రణాళికని కూటమి ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. స్క్రీనింగ్ పరీక్షల ద్వారా ప్రాథమిక దశలోనే బాధితుల గుర్తింపుని చేపడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్సని మెరుగుపరిచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు.

**భావోద్వేగమైన మంత్రి :**

ఇదిలా ఉంటే విశాఖ జరిగిన వాక్ థాన్ లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ భావోద్వేగ ప్రసంగం చేశారు. అది అందరినీ కదిలించింది. ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ కారణంగా తన తల్లిని సోదరిని కోల్పోయాను అన్నారు. అలా క్యాన్సర్ ప్రభావం తనను తీవ్రంగా కలచివేసింది అని చెప్పారు. అందుకే ఈ పరిస్థితులను అన్నీ చూసిన తాను వైద్య శాఖకు మంత్రి కాగానే పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే తొలి సంతకాన్ని క్యాన్సర్ స్క్రీనింగ్ ఫైలుపై పెట్టానని గుర్తు చేశారు. అంతే కాకుండా ఏపీలో క్యాన్సర్ కేసులు తగ్గించేందుకు నాణ్యత కలిగిన వైద్యాన్ని అందుబాటులోనికి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అదే విధంగా ప్రజలలో అవగాహన తెచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలను శాఖాపరంగా తీసుకుంటున్నట్లుగా మంత్రి వివరించారు.

**తొలి దశలో గుర్తిస్తే :**

ఇదిలా ఉంటే తొలిదశలోనే గుర్తిస్తే క్యాన్సర్ బారి నుంచి బయటపడవచ్చునని మంత్రి చెప్పారు. అందుకే రాష్ట్రంలో ఎన్సీడీ-04 నాన్-కమ్యూనికబుల్ డీసిజ్ కింద రాష్ట్ర వ్యాప్తంగా ఓరల్ బ్రెస్ట్ సర్వైకల్ లక్షణాలతో ఉన్న వారిని ఉచిత పరీక్షల ద్వారా గుర్తించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఇదిలా ఉంటే ఆయన ప్రజలకు కొన్ని కీలక సూచనలు చేశారు. ఏపీలో చూస్తే క్యాన్సర్ కేసుల పెరుగుదల జాతీయ సగటు కేసుల నమోదుతో పోల్చితే ఎక్కువగా ఉందని మంత్రి ఆందోళన వ్యక్తంచేశారు 2020 నాటికి 25,487 కేసులు ఉండగా 2025 నాటికి 35,546కు కేసులు అయ్యాయని ఇది 39.5 శాతంగా ఉందని అన్నారు. అదే సమయంలో జాతీయ స్థాయిలో 12.8 శాతం మాత్రమే కేసులు పెరుగుతున్నాయని గణాంకాలు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా 18 శాతం మంది ప్రతి ఏటా క్యాన్సర్ కారణంగా మరణిస్తున్నారని మంత్రి చెబుతూ అందులో భారత్ మూడవ స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. అందుకే ఈ కేసులను తగ్గించేందుకు ఓరల్, బ్రెస్టు, సర్వైకల్ కేసులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు స్క్రీనింగ్ పరీక్షలను మొదలు పెట్టామని వివరించారు.

**సంకోచం వద్దు అంటూ :**

ఏపీలో ఇప్పటివరకు ఓరల్ టెస్టును ఒక కోటీ 39 లక్షల 7 వేల 523 మందికి ఉచితంగా పరీక్షలు చేశామని, ఇందులో అవసరమని గుర్తించిన లక్షల 41 వేల 179 మందికి దశల వారీగా పరీక్షలు జరుపుతున్నామని చెప్పారు. ఇక ఇందులో ఇప్పటి వరకూ చూస్తే 98 కేసులు నిర్ధారణ అయినట్లు మంత్రి చెప్పారు. ఇక బ్రెస్ట్ పరీక్షను 73 లక్షల 78 వేల 836 మంది మహిళలకు చేయగా తదుపరి పరీక్షలు అవసరమని గుర్తించిన ఒక లక్ష 65వేల 22 మందికి మళ్ళీ పరీక్షలు చేస్తున్నామని చెప్పారు. అందులో ఇప్పటివరకూ 104 కేసులు బయటపడ్డాయని మంత్రి చెప్పారు. క్యాన్సర్ పరీక్షల కోసం ఇళ్లకు వచ్చే సిబ్బందికి సహకరించి పరీక్షలు చేయించుకోవాలని మంత్రి కోరారు. సంకోచించకుండా పరీక్షలు చేయించుకోవాలని ఏమరుపాటుగా ఉండొద్దని అదే విధంగా ఆందోళన చెందనక్కర్లేదని సూచించారు.

**గుడ్ మార్నింగ్ వైజాగ్-గుడ్ బై క్యాన్సర్ :**

విశాఖలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన వాక్ థాన్ కార్యక్రమానికి హాజరైన వేలాది మంది ప్రజల చేత మంత్రి సత్యకుమార్ గుడ్ మార్నింగ్ వైజాగ్-గుడ్ బై క్యాన్సర్ అంటూ నినాదాలు చేయించారు. ప్రతీ ఒక్కరూ ఈ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండడమే కాకుండా ఇతరులకు కూడా తెలియచేయాలని దాని వల్ల వ్యాధిగ్రస్తుల సంఖ్యను గణనీయంగా తగ్గించగలమని చెప్పారు.

**రాష్ట్రంలోనే తొలి పెయిన్ క్లినిక్ :**

ఇదిలా ఉంటే రాష్ట్రంలోనే తొలి పెయిన్ క్లినిక్ విశాఖలోని కేజీహెచ్ లో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. దీర్ఘకాలిక క్యాన్సర్ సంబంధిత నొప్పులతో బాధపడుతున్న రోగులకు పెయిన్ క్లినిక్ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. రాబోయే రోజులలో కీమోథెరపీ, రేడియోథెరపీ, పెయిన్ మేనేజ్‌మెంట్ అంశాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి క్యాన్సర్ వైద్య సేవలను రాష్ట్రంలో మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేస్తూ, పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేయడం విశేషం.

# టీ20 ప్రపంచ కప్‌నకు దూరం.. బంగ్లాదేశ్‌లో కొత్త టోర్నమెంట్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచ కప్ 2026 (T20 World Cup)కు దూరమైన బంగ్లాదేశ్ తమ దేశ ఆటగాళ్ల కోసం కొత్త టీ20 టోర్నమెంట్‌ను ప్రారంభించనుంది. దీనికి ఓడోమ్మో బంగ్లాదేశ్ ౨20 కప్ 2026 (ODOMMO Bangladesh T20 Cup) అని పేరు పెట్టింది. 'ఓడోమ్మో' అంటే బంగ్లాలో అజేయమైన లేదా ఎవరికీ లొంగనిది అని అర్థం. ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు ఈ టోర్నీ జరగనుంది. మూడు జట్లు పోటీపడతాయి. ధూమ్‌కేతు శ× జట్టుకు లిటన్ దాస్, దర్బార్ XI టీమ్‌కు నజ్ముల్ హుస్సేన్ శాంటో, దురంటో శ× జట్టుకు అక్బర్ అలీ నాయకత్వం వహించనున్నారు. ప్రైజ్‌మనీ, ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులకు రూ.1.87 కోట్లు ఖర్చు చేస్తామని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధికారి తెలిపారు. మ్యాచ్‌లకు మరింత ఊపు తీసుకొచ్చేందుకు 'ఇంపాక్ట్ ప్లేయర్ రూల్'ను ఈ టోర్నీలో ప్రవేశపెట్టనున్నారు. ఫిబ్రవరి 5, 6, 7 తేదీల్లో గ్రూప్ దశ మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ నెల 9న ఫైనల్ నిర్వహిస్తారు. టీ20 ప్రపంచ కప్ 2026 ఈ నెల 7 నుంచి ప్రారంభంకానుంది. ఈ మెగా టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. భారత్‌లో మ్యాచ్‌లు ఆడటానికి బంగ్లాదేశ్ నిరాకరించింది. దీంతో ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్‌ను ప్రత్యామ్నాయ జట్టుగా ఆడించాలని ఐసీసీ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కొత్త టోర్నమెంట్‌ను ప్రారంభించాలని నిర్ణయించింది.

# ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేతగా అల్కరాస్..



**హైదరాబాద్ పెన్ పవర్:** పురుషుల టెన్నిస్‌లో కెరీర్ గ్రాండ్‌స్లామ్ పూర్తి చేసిన అతిపిన్నవయస్కుడిగా ప్రపంచ నంబర్ వన్ అల్కరాస్ (స్పెయిన్) చరిత్ర సృష్టించాడు. ఆదివారం హోరాహోరీగా సాగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో నొవాక్ జకోవిచ్ (సెర్బియా)పై 2-6, 6-2, 6-3, 7-5 తేడాతో అల్కరాస్ విజయం సాధించాడు. 22 ఏళ్ల అల్కరాస్‌కు ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఇది తొలి టైటిల్. అతను ఇప్పటికే ఫ్రెంచ్ ఓపెన్ (2024, 2025), వింబుల్డన్ (2023, 2024), యూఎస్ ఓపెన్ (2022, 2025) టైటిళ్లు సాధించాడు. మరోవైపు.. జకోవిచ్‌కు ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌లో ఇది తొలి ఓటమి. అంతకుముందు ఈ టోర్నమెంట్‌లో ఫైనల్ చేరిన పదిసార్లూ అతడు విజేతగా నిలవడం విశేషం. టెన్నిస్ చరిత్రలో అత్యధిక (25) గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిళ్లు సాధించాలనుకున్న జకోవిచ్ ఆశలపై అల్కరాస్ నీళ్లుచల్లాడు. ప్రస్తుతం 24 టైటిళ్లతో ఉన్న నొవాక్.. 25వ టైటిల్ కోసం చాలా కష్టపడుతున్నాడు. చివరగా 2023లో యూఎస్ ఓపెన్ గెలిచాక.. అతడు మళ్లీ గ్రాండ్‌స్లామ్ కొట్టలేకపోతున్నాడు.

# అండర్19 వరల్డ్ కప్: పాక్‌తో ఇండియా ఢీ

**సెమీఫైనల్ బెర్తుపై టీమిండియా గురి**

**మధ్యాహ్నం1 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో**




**హైదరాబాద్ పెన్ పవర్:** అండర్19 వరల్డ్ కప్‌లో అజేయంగా దూసుకెళ్తున్న యంగ్ ఇండియా.. హై ఓల్టేజ్ పోరుకు రెడీ అయింది. ఆదివారం జరిగే సూపర్6 ఆఖరి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఇందులో గెలిచి సెమీఫైనల్‌కు చేరుకోవడంతో పాటు ఆసియా కప్ ఫైనల్లో పాక్ చేతిలో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలని కుర్రాళ్లు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ వరల్డ్ కప్‌లో ఇండియా కుర్రాళ్ల ఆధిపత్యమే ఎక్కువగా కనిపించింది. గ్రూప్ దశలో బంగ్లాదేశ్, న్యూజిలాండ్, అమెరికాపై గెలిచారు. సూపర్6 తొలి మ్యాచ్‌లోనూ జింబాబ్వేను ఓడించి మంచి ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. దాంతో పాక్‌తో మ్యాచ్‌లోనూ టీమిండియానే ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. వైభవ్ సూర్యవంశీ (166 రన్స్), అభిగ్యాన్ కుండు (183), విహాన్ మల్హోత్రా (151) ఫామ్‌లో ఉండటం కలిసొచ్చే అంశం. వీళ్లకు తోడు కెప్టెన్ ఆయుష్ మాత్రే, ఆరోన్ జార్జ్ బ్యాట్ ఝుళిపిస్తే భారీ స్కోరు ఖాయం. బౌలింగ్‌లో పేసర్ హెనిల్ పటేల్, ఉదవ్ మోహన్, ఆర్.ఎస్ అంబరీష్‌పైనే ఎక్కువగా భారం ఉంది. వీళ్లందరూ సమష్టిగా చెలరేగితే ఇండియా విజయాన్ని అడ్డుకోవడం కష్టమే. మరోవైపు పాకిస్తాన్‌ను కూడా తక్కువగా అంచనా వేయలేం. సూపర్6 తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై గెలిచి మంచి జోరు మీదుంది. ఆసియా కప్ ఫైనల్లో 172 రన్స్ చేసిన ఓపెనర్ సమీర్ మిన్హాస్ మంచి ఫామ్‌లో ఉండటం పాక్‌కు కలిసొచ్చే అంశం.

**సిట్రస్ & రోజెస్ రిట్రీట్: మిషా నారంగ్ ట్రాంక్విల్ మూమెంట్**



# ఎంత ఎదిగినా ఒదిగి ఉండే ఆ ముగ్గురు



అమితాబ్ బచ్చన్, రజనీకాంత్, చిరంజీవి వంటి దిగ్గజాలు కేవలం వెండితెరపైనే కాదు.. నిజ జీవితంలో కూడా తమ సింప్లిసిటీతో కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

సూపర్ స్టార్ రజనీకాంత్ సింప్లిసిటీ వెనుక రహస్యం పరిశీలిస్తే.., రజనీకాంత్ హిమాలయాల యాత్రలు, మహావతార్ బాబాజీ బోధనలు వినేందుకు ఇష్టపడతారు. ఆయనకు షూటింగ్ లేకపోతే కేవలం సాధారణ పంచె, లుంగీలోనే కనిపిస్తారు. బిగ్ బి అమితాబ్ బచ్చన్ తన తండ్రి హరివంశ్ రాయ్ బచ్చన్ నుంచి సాహిత్యం, క్రమశిక్షణ అవవరుచుకున్నారు. ఈ వయసులో కూడా ఆయన సెట్స్‌లో అందరికంటే ముందు ఉండి అందరినీ గౌరవిస్తారు. అంతేకాదు యువకుల కంటే ఎక్కువ ఉత్సాహంగా ఈ వయసులోను నటిస్తున్నారు.మెగాస్టార్ చిరంజీవి మొదటి నుంచి హనుమంతుడి భక్తుడు. సామాన్య కుటుంబం నుండి గ్లామర్ ప్రపంచంలోకి వచ్చి మెగాస్టార్‌గా ఎదిగేందుకు ఎంతో శ్రమించారు. ఒదిగి ఉండే స్వభావం ఆయన ప్రత్యేకత. పై ముగ్గురూ కొత్త వారితో కూడా ఎంతో ఆప్యాయంగా మాట్లాడే నైజం ఉన్నవారు. లగ్జరీ కంటే సాధారణ ఆధ్యాత్మిక జీవితం గడిపేందుకు ఎప్పుడూ ఆసక్తిగా ఉంటారు.

**అహంకారం వీడితేనే అసలైన సుఖం**

నిజానికి ఏ మనిషి అయినా అహంకారం వీడితేనే సుఖం. ఎంత సింపుల్‌గా జీవిస్తే అంత మేలు! అనేది అక్షర సత్యం. ఈ స్టార్లందరూ తమలోని -అహాన్ని- పక్కన పెట్టారు కాబట్టే వేల కోట్ల ఆస్తి ఉన్నా సామాన్యుడిలా జీవించేందుకు వెనకాడరు. ఆధ్యాత్మికత అంటే కేవలం పూజలు చేయడం మాత్రమే కాదు.. ఎదుటి మనిషిని గౌరవించడం తన మూలాలను మర్చిపోకపోవడం అని వీరు నిరూపిస్తున్నారు.

సూపర్ స్టార్ రజనీకాంత్ సింప్లిసిటీ గురించి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో అరవింద్ స్వామి చెప్పిన ఈ సంఘటన ఎంతో ఆశ్చర్యం కలిగించింది. తళపతి (1991) షూటింగ్ సమయంలో సెట్లో ఒక బెడ్ పై అరవింద్ స్వామి ఆదమరిచి నిద్ర పోయారు. అయితే అది రజనీకి కేటాయించిన బెడ్ అనే విషయం అతడికి తెలియదట. అయితే ఆ సమయంలో అక్కడికి వచ్చిన రజనీకాంత్ ఆ దృశ్యం చూసారు. అయితే అతడిని నిద్రలేపి డిస్టర్బ్ చేయలేదు. ఎవరో కొత్త కుర్రాడు.. పాపం అలసిపోయి నిదురపోతున్నాడు.. అని తను చాప తీసుకుని నేలపైనే నిదురించారట. అయితే కాసేపటికి నిదుర లేచి చూశాక అరవింద స్వామి షాక్ అయ్యారట. ఈ విషయాన్ని ఇప్పుడు అతడు గుర్తుచేసుకున్నారు.

**మాళవిక మోహనన్ జాయ్ఫుల్ గ్లో: గుడ్ హెయిర్ డే వైబ్స్**



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com